PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 25 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శనివారం 25 జనవరి 2025

## దేవాదుల ఎత్తిపోతల పథకం నియోజకవర్గ వరప్రసాదం




## మంత్రులతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న టీజీ క్యాబ్ చైర్మన్ రవీందర్ రావు







- తెలంగాణ ఇళ్ల నిర్మాణానికి సమగ్రమైన డాటా, పూర్తి ప్రణాళిక
- మెట్రో ఫేజ్-2 కింద ఆరు కారిడార్లను గుర్తించాం
- మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు చేయూతనివ్వండి
- కేంద్రమంత్రి ఖట్టర్‌తో సమీక్షలో సిఎం రేవంత్ విజ్ఞప్తి

# తెలంగాణకు 20 లక్షల ఇండ్లు మంజూరు చేయండి

**హైదరాబాద్,24 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) 2.0 కింద తెలంగాణకు 20 లక్షల ఇండ్లు మంజూరు చేయాలని కేంద్ర గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. దేశ పట్టణ జనాభాలో ఎనిమిది శాతం ప్రజలు తెలంగాణలో ఉన్నారని సీఎం తెలిపారు. పీఏఎంవై (యూ)తోపాటు పట్టణాభివృద్ధి, విద్యుత్ శాఖల పనితీరుపై కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. బేగంపేటలోని హోటల్ ఐటీసీ కాకతీయలో కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ తో అర్బన్ అండ్ పవన్ సెక్టర్‌పై జరిగిన సమీక్షా సమావేశానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రపర్యటనలో ఉన్న కేంద్రమంత్రి ఖట్టర్ ఉదయం కరీంనగర్‌లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం హైదరాబాద్ చేరుకుని సిఎంతో సమీక్షించారు. పీఎంఏవై 2.0లో చేరిన తొలి రాష్ట్రమైన తెలంగాణ ఇళ్ల నిర్మాణానికి సమగ్రమైన డాటా, పూర్తి ప్రణాళికతో సన్నద్ధంగా ఉన్నందున రాష్ట్రానికి 20 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. దేశంలోని మహా నగరాలైన ఢిల్లీ, చెన్నై, వివరాలు 2లో




# దేశవ్యాప్తంగా పేదలకు కోటి ఇండ్ల నిర్మాణం

- తెలంగాణకు అదనంగా ఇవ్వడానికి సిద్ధం
- కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ వెల్లడి
- అభివృద్ధి తప్ప రాజకీయం లేదన్న బండి



- మళ్లీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే..కెసిఆర్ సిఎం
- సిరిసిల్లలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కెటిఆర్

## కాంగ్రెస్ పాలనపై అన్ని వర్గాల ప్రజల్లో

# తీవ్ర అసంతృప్తి

**రాజన్న,జనవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పాలనపై అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని మళ్లీ ఎన్నికలు రాగానే ప్రజలు తగిన నిర్ణయం తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని, వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే, సిఎంగా కెసిఆర్ ఉంటారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎంఎల్ఏ కెటిఆర్ అన్నారు. సిరిసిల్లలో శుక్రవారం పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన అనంతరం సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ ఛైర్‌పర్సన్‌లు, కౌన్సిలర్ల పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో స్థానిక తెలంగాణ భవన్‌లో వారిని సత్కరించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ..పదవీకాలం పూర్తయిన మున్సిపల్ ఛైర్‌పర్సన్లు, కౌన్సిలర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. బిఆర్ఎస్‌కు పోయింది అధికారమే కానీ ప్రజల అభిమానం కాదని, మనలోని పోరాట పటిమ దూరం కాలేదని అన్నారు. కాంగ్రెస్‌తో బిఆర్ఎస్‌ను వివరాలు 2లో

# బడ్జెట్‌కు చకచకా ఏర్పాటు

- హల్వా వేడుకల్లో పాల్గొన్న నిర్మలా సీతారామన్




## పార్కులు, ప్రభుత్వ స్థలాల కబ్జాలపై ఫిర్యాదులు



- నాలుగు పథకాల ప్రారంభానికి సిద్ధం
- రైతు భరోసాకు నిధులు సమీకరణ

## తెలంగాణలో ముగిసిన గ్రామ సభలు

**హైదరాబాద్,24 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా నేటి వరకు 16,348 గ్రామ, వార్డు సభలు పూర్తయ్యాయని ప్రభుత్వం ప్రకటించింది. గత నాలుగు రోజులుగా వివరాలు 2లో

# గత పదేళ్లలో బిఆర్ఎస్ చేసిందేమీ లేదు

- అప్పలకుప్పకు వడ్డీలు కట్టలేక పోతున్నాం
- దావోస్‌లో తెలంగాణకు భారీగా పెట్టుబుడులు
- పటాన్‌చెరు కాంగ్రెస్ వ్యవహారంపై విచారణ
- మీడియా సమావేశంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్

**హైదరాబాద్,జనవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారాస గత పదేళ్లలో రాష్ట్రాకి చేసిందేమీ లేదని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. భారాస ప్రభుత్వం తెచ్చిన పెట్టుబడులూ పెద్దగా ఏమీ లేవని చెప్పారు. ప్రతిపక్షాలు ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'దావోస్‌లో ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్లడం వల్లే పెట్టుబడిదారులకు నమ్మకం కుదిరింది. తెలంగాణ పెవిలియన్ రద్దీగా మారింది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అనేక సంస్థలు ముందుకొచ్చాయి. మమ్మల్ని విమర్శించే ప్రతిపక్షాలు ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని అన్నారు. ప్రజలను మభ్యపెట్టడం.. ఆచరణ సాధ్యంకాని హామీలివ్వడమే భారాస పని. గత ప్రభుత్వ పాలనతో నెలకు రూ. ఆరున్నర వేల కోట్ల వడ్డీ కడుతున్నాం. మంచి పనులు జరుగుతున్నప్పుడు ప్రశంసించడం నేర్చుకోండి. తాజాగా రాష్ట్రానికి రానున్న పెట్టు బడులతో 50వేల నుంచి 75 వేల ఉద్యోగాలు లభించే అవకాశముంది' అని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఏ పార్టీ వాళ్ళు అని తాము చూడడం లేదని.. పెద్దవాళ్ళకి పథకాలు ఇస్తున్నామని వెల్లడించారు. పెట్టుబడి పెట్టడానికి అనేక కంపెనీలు వస్తాయని.. అందులో మేఘా కృష్ణారెడ్డి కంపెనీ ఒకటన్నారు. పెట్టుబడులపై ఎప్పుడంటే



అప్పుడు చర్చకు సిద్ధం అంటూ మాజీ మంత్రి కేటీఆర్‌కు పీసీసీ చీఫ్ సవాల్ విసిరారు. సీఎం దావోస్ పర్యటన తెలంగాణకు ధమాకా అన్నారు. పెట్టుబడుల విషయంలో తెలంగాణలో ఒక చరిత్ర నెలకొందన్నారు. కాం గ్రెస్ ఉంటేనే పెట్టుబడులు వస్తాయని మరోసారి నిరూపితమైందని తెలిపారు. విదేశీ పెట్టుబడి దారులకు కాంగ్రెస్‌పై నమ్మకం ఉందన్నారు. వివరాలు 2లో



## మంత్రి ఉత్తమ్‌కుమార్ కాన్వాయ్‌కు ప్రమాదం

**హైదరాబాద్,24 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ కాన్వాయ్‌కు శుక్రవారం ప్రమాదం జరిగింది. హుజూర్‌నగర్ నుంచి జాన్‌పహాడ్ ఉర్సు ఉత్సవాలకు వెళుతుండగా.. సూర్యాపేట మండల కేంద్రమైన గరిడేపల్లిలో కాన్వాయ్‌ని ఒక్కసారిగా ఆపడంతో వెనక నుంచి వస్తున్న వాహనాలు ఒకదానికొకటి ఢీ కొన్నాయి. 8 కార్ల ముందు భాగాలు ధ్వంసమయ్యాయి. మంత్రి ఉత్తమ్‌కు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో భద్రతా సిబ్బంది, నేతలు, కార్యకర్తలు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనతో కొంతసేపు ఆందోళన నెలకొంది.

## పేదల కోసం పరితపించిన కర్పూరీ ఠాకూర్




జయంతి వేడుకల్లో మంత్రి కిషన్ రెడ్డి

# పేదల కోసం పరితపించిన కర్పూరీ ఠాకూర్

**- జయంతి వేడుకల్లో మంత్రి కిషన్ రెడ్డి**



**హైదరాబాద్,జనవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారతరత్న కర్పూరి ఠాకూర్.. పేదల కోసం తన జీవితాన్ని అంకితం చేశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యా లయంలో ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో కర్పూరి ఠాకూర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హాజరయ్యారు.ఆయన చిత్రపటం వద్ద కిషన్ రెడ్డి, పార్టీ శ్రేణులు నివాళులు అర్పిం చారు. తర్వాత బీజేపీ-2025 డైరీని కిషన్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో కర్పూరి ఠాకూర్ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నా మన్నారు. సోషలిస్టు నాయకుడిగా విద్యార్థి దశలోనే కర్పూరి అనేక పోరాటాలకు రూపకల్పన చేశారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ బడుగు, బలహీన వర్గాల కోసం జీవితాన్ని అంకితం చేశారని చెప్పారు. బిహార్‌కు విద్యాశాఖ మంత్రిగా, రెండుసార్లు ముఖ్యమంత్రిగా సేవలు అందించారని.. అప్పట్లోనే విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారని కిషన్ రెడ్డి గుర్తు చేశారు.దేశ వ్యాప్తంగా భాజపా అధ్వర్యంలో కర్పూరి ఠాకూర్ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నాం. విద్యార్థి దశలోనే ఆయన అనేక పోరాటాలకు రూపకల్పన చేశారు. ఎస్సీ, ఎస్టీ, బడుగు బలహీన వర్గాల కోసం ఆయన జీవితాన్ని అంకితం చేశారు. బిహార్ రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రిగా సేవలు అందిం చిన ఆయన.. అప్పట్లోనే విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారు. ఓబీసీల అభ్యున్నతి కోసం కర్పూరి ఠాకూర్ విశేషమైన సేవలు అందించారు. పార్టీలకు అతీతంగా జన నాయకుడిగా కర్పూరి ఠాకూర్ పేరు తెచ్చుకున్నారు' అని కిషన్‌రెడ్డి తెలిపారు.

# పార్కులు, ప్రభుత్వ స్థలాల కబ్జాలపై ఫిర్యాదులు

**- అమీన్‌పూర్ మున్సిపాలిటీలో హైడ్రా సమగ్ర సర్వే**



**హైదరాబాద్,జనవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ అమీన్‌పూర్ మున్సిపాలిటీలో సమగ్ర సర్వేకు హైడ్రా సిద్ధమైంది. రహదారులు, పార్కులు, ప్రభుత్వ స్థలాల కబ్జాలపై హైడ్రా అధికారులకు ఫిర్యాదులు వచ్చాయి. అమీన్‌పూర్ మున్సిపాలిటీలో ఆక్రమణలపై నిగ్గు తేల్చే పనిలో హైడ్రా అధికారులు ఉన్నారు. తమ కాలనీలోని పార్కులు, రహదారులతో పాటు కొన్ని ఎ÷-లాట్లను పక్కనే ఉన్న గోల్డెన్ కీ వెంచర్స్ వారు ఆక్రమించారంటూ హైడ్రాకు వెంకటరమణ కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. సర్వే నెంబర్ 152, 153లో ఉన్న వెంకటరమణ కాలనీలో హైడ్రా అధికారులు సర్వే చేశారు. పార్కులు, రహదారులు కబ్జాకు గురైనట్లుగా నిర్ధారణకు హైడ్రా అధికారులు వచ్చారు. వెంకటరమణ కాలనీలోకి చొరబడి గో÷-డలెన్ కీ వెంచర్స్ ఆక్రమణలకు పాల్పడినట్లు ప్రాథమిక నిర్ధారణ చేశారు. ఈ విషయంలో మరింత లోతైన సర్వే చేయించేందుకు హైడ్రా అధికారులు చర్యలు చేపట్టారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ సర్వే ఆఫ్ ఇండియా , ఏడీ సర్వే సంయుక్త ఆధ్వర్యంలో జాయింట్ సర్వే చేసేందుకు హైడ్రా అధికారులు ప్రయత్నం చేశారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీలోని వెంకటరమణ కాలనీకి ఆనుకుని పలు కాలనీల నుంచి కూడా హైడ్రాకు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఇలా ఫిర్యాదులు అందిన నేపథ్యంలో సమగ్ర సర్వే చేసేందుకు హైడ్రా అధికారులు సిద్ధమయ్యారు. అందరి సమక్షంలో పారదర్శకంగా జరిగే ఈ సర్వేలో భాగస్వామ్యం కావాలని హైడ్రా అధికారులు కోరారు. హైడ్రా సర్వే అంటూ చుట్టుపక్కల ఉన్న కాలనీ వాసులను గో÷-డలెన్ కీ వెంచర్స్ నిర్వాహకులతో పాటు.. పలువురు ఆక్రమణదారులు తప్పుదోవ పట్టిస్తున్నారు. వారి ఆక్రమణలు కప్పి పుచ్చుకోడానికి చేస్తున్న ప్రయత్నాలకు ఎవరూ బలి కావద్దని హైడ్రా అధికారులు సూచించారు. ఇప్పటికే పలు ఆరోపణల నేపథ్యంలో గో÷-డలెన్ కీ వెంచర్స్ ఆస్తులను ఎన్‌ఫోర్సుమెంట్ డైరెక్టరేట్(ఈడీ) అటాచ్ చేసిన విషయం విధితమే. అమీన్‌పూర్ మున్సిపాలిటీలోని ఆర్టీసీ కాలనీ, రంగారావు వెంచర్, చక్రపురి కాలనీ వాసులు కూడా ఏమైనా కబ్జాలుంటే ఫిర్యాదు చేయాలని.. ఈ సమగ్ర సర్వేలో వారిని కూడా భాగస్వామ్యం చేస్తామని హైడ్రా అధికారులు చెప్పారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీలోని కాలనీ వాసులు ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదని.. ఏమైనా ఫిర్యాదులుంటే హైడ్రా కార్యాలయానికి వచ్చి నేరుగా ఫిర్యాదు చేయాలని హైడ్రా అధికారులు సూచించారు.

# తెలంగాణకు 20 లక్షల ఇండ్లు మంజూరు చేయండి

(మొదటి పేజీ తరువాయి)

బెంగళూరుతో పోల్చితే హైదరాబాద్‌లో మెట్రో కనెక్టవిటీ తక్కువగా ఉందని, ఈ నేపథ్యంలో మెట్రో ఫేజ్-2 కింద ఆరు కారిడార్లను గుర్తించామని మనోహర్‌లాల్‌కు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కారిడార్ -4: నాగోల్-శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం (36.8 కి.మీ.), కారిడార్-5: రాయదుర్గం-కోకాపేట నియోపొలిస్ (11.6 కి.మీ.), కారిడార్-6: ఎంజీబీఎస్-చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), కారిడార్-7: మియాపూర్-పటాన్‌చెరు (13.4 కి.మీ.), కారిడార్-8: ఎల్ బీ నగర్-హయత్ నగర్ (7.1 కి.మీ), కారిడార్- 9: రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం-ఫోర్త్ సిటీ (స్కిల్ యూనివర్సిటీ) (40 కి.మీ.) ఉన్నాయని వివరించారు. మొదటి అయిదు కారిడార్ల (76.4 కిమీ) కోసం డీపీఆర్లు పూర్తయ్యాయని కేంద్ర మంత్రి ఖట్టర్ దృష్టికి సీఎం రేవంత్ రెడ్డి తెచ్చారు. ఈ కారిడార్ల నిర్మాణానికి రూ.24,269 కోట్లు వ్యయమవుతుందన్నారు. డీపీఆర్లు ఆమోదించడంతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యం (జేవీ) కింద చేపట్టి నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు చేయూతనివ్వాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మూసీలో మురుగు చేరకుండా నదికి ఇరువైపులా 55 కి.మీ. (మొత్తంగా 110 కి.మీ.) కాలువలు, బాక్స్ డ్రెయిన్లు, ఎస్టీపీల నిర్మాణానికి రూ.10 వేల కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంతోపాటు సమీపంలోని 27 పట్టణ పాలక సంస్థల పరిధిలో మురుగు నీటి నెట్‌వర్క్ నిర్మాణానికి రూ.17,212 కోట్లతో సమగ్ర మురుగునీటి మేజర్ ప్లాన్ (సీఎస్ఎంపీ) తయారు చేశామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. అమృత్ 2.0 లేదా ప్రత్యేక ప్రాజెక్టుగా సీఎస్ఎంపీని గుర్తించి నిధులు సమకూర్చాలని కేంద్ర మంత్రి ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో రెండో పెద్ద నగరమైన వరంగల్ సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మాస్టర్ ఎ÷-లాన్‌ను నోటిఫై చేసిందని సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు. వరంగల్‌లో రూ.41,70 కోట్లతో సమగ్ర భూగర్భ నీటి పారుదల (యూజీడీ) పథకాన్ని చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు.

# దేశవ్యాప్తంగా పేదలకు కోటి ఇండ్ల నిర్మాణం

- **తెలంగాణకు అదనంగా ఇవ్వడానికి సిద్ధం**
- **కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ వెల్లడి**
- **అభివృద్ధి తప్ప రాజకీయం లేదన్న బండి**

**కరీంనగర్, 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ ఏడాది దేశవ్యాప్తంగా కోటి ఇండ్లను నిర్మించబోతున్నట్లు కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ అన్నారు. తెలంగాణకు రావాల్సిన వాటా కంటే ఎక్కువ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. కరీంనగర్ డంప్ యార్డ్‌ను ఎత్తేస్తాం. అందుకు అవసరమైన నిధులన్నీ కేంద్రమే మంజూరు చేస్తుందని అన్నారు. . విద్యుత్ విషయంలోనూ తెలంగాణకు సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నా' అని కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో పలు అభివృద్ధి పనులకు కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ శుక్రవారం శంకుస్థాపనలు, ప్రారంభాలు చేశారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో కరీంనగర్‌కు చేరుకున్న ఖట్టర్‌కు కేంద్రమంత్రి బండి సంజయ్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రమంత్రి శంకుస్థాపనలు చేశారు. కరీంనగర్‌లో 24 గంటల తాగునీరు, మల్టీ పర్పస్ పార్క్‌ను కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ కట్టర్, బండి సంజయ్ కుమార్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం హౌజింగ్ బోర్డు కాలనీలో జరిగే బహిరంగ సభలో కేంద్రమంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండిసంజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో తనకు ఎలాంటి విభేధాలు లేవని అన్నారు. గంగుల కమలాకర్‌తోనే కొద్దిగా గ్యాప్ ఉందని త్వరలో అదికూడా సెట్ అయిపోతుందన్నారు. కరీంనగర్‌ను అభివృద్ధి చేయడమే తనకు తెలుసన్నారు. జిల్లా అభివృద్ధి కోసం రాజకీయాలలకు అతీతంగా కలిసి పనిచేయాలని కోరుతున్నామన్నారు. కరీంనగర్ అభివృద్ధి కోసం కంకణం కట్టుకున్నానన్నారు. కరీంనగర్‌లో నాలుగు వేల ఇండ్లకు నిరంతరాయంగా 24 గంటల పాటు నీళ్లు సరఫరాల అవుతాయన్నారు. పేదరికం నుంచి హర్యానా సీఎంగా, కేంద్రమంత్రిగా ఎదిగిన మనోహర్ చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరగడం ఎంతో గర్వకారణమన్నారు. కరీంనగర్‌లో డంప్ యార్డ్‌తో ప్రజలు అల్లాడిపోతున్నారని.. డంపింగ్ యార్డు సమస్య నుంచి కరీంనగర్ ప్రజలకు విముక్తి కల్పిస్తామన్నారు. స్మార్ట్ సిటీ నిధులను దారి మళ్లిస్తే కొట్లాడి సాధించినట్లు తెలిపారు.



వేములవాడ రాజన్న ఆలయాన్ని ప్రసాదం స్కీంలో చేరుస్తున్నామని తెలిపారు. అలాగే కొండగట్టు, ఇల్లందకుంట ఆలయాలను రామాయణ్ సర్క్యూట్‌లో చేరుస్తామన్నారు. సిరిసిల్ల, వంగర ప్రాంతాల్లో నవోదయ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. జిల్లాలో ఈఎస్ఐ ఆస్పత్రిని కూడా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రధాని మోడీ కేంద్ర ప్రభుత్వం 10 ఏళ్లలో తెలంగాణకు 12 లక్షల కోట్లు ఖర్చు చేసిందని, రోడ్ల కోసమే లక్షన్నర కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని, రాష్ట్రంలోని 32 జిల్లాల్లో జాతీయ రహదారులను అభివృద్ధి చేశామని బండి సంజయ్ వెల్లడించారు.

# బడ్జెట్‌కు చకచకా ఏర్పాటు

- **హల్వా వేడుకల్లో పాల్గొన్న నిర్మలా సీతారామన్**



**న్యూఢిల్లీ,జనవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టబోయే కేంద్ర బడ్జెట్‌కు సంబంధించిన పనులు తుది దశకు చేరుకున్నాయి. ఇందులో భాగంగా ఏటా నిర్వహించే హల్వా వేడుకను నార్త్ బ్లాక్‌లో శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఈ వేడుకలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో పాటు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. బడ్జెట్ తయారీ పక్రియలో పాల్గొన్న అధికారులకు, సిబ్బందికి హల్వాను నిర్మలా సీతరామన్ స్వయంగా పంచిపెట్టారు. కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి, ఉన్నతాధికారులు తుహిన్‌కాంత్ పాండే, అజయ్ సేథ్ తదితరులు ఈ వేడుకలో పాలుపంచుకున్నారు. నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టడం ఇది వరుసగా ఎనిమిదోసారి. ఓ వైపు జీడీపీ వృద్ధి మందగించిన వేళ (6.4 శాతం నమోదు కావొచ్చని అంచనా) 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆమె బడ్జెట్ ప్రతిపాదించనున్నారు. ఈ సారి కూడా డిజిటల్ రూపంలోనే బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. గడిచిన నాలుగు బడ్జెట్లుగా ఇదే పద్ధతిని అనుసరిస్తున్నారు. బడ్జెట్ తయారీలో ప్రత్యక్షంగా పాల్గొనే అధికారులు, సిబ్బంది - పార్లమెంట్‌లో దానిని ప్రవేశపెట్టేవరకు ఆ నార్త్ బ్లాక్‌లోనే ఉంటారు. వారు బయటకు వెళ్లడానికి వీలుండదు. వారు ఎల్లప్పుడూ సీసీటీవీ కెమెరాలు, భద్రతా సిబ్బంది నిఘాలో ఉంటారు. కనీసం వారు ఫోన్ చేయడానికి కూడా వీలుండదు. ఒకసారి పార్లమెంట్‌లో నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం పూర్తయిన తర్వాతే వీరు బయటకు వస్తారు. అంటే దాదాపు మరో వారం రోజుల పాటు వీరికి బాహ్య ప్రపంచంతో సంబంధాలు ఉండవన్నమాట. 1950లో బడ్జెట్లోని ముద్రణ పక్రియ కొనసాగుతున్న సమయంలో లీక్ అవ్వడంతో ఈ లాక్-ఇన్ నిర్ణయం తీసుకున్నారు.

# తెలంగాణలో ముగిసిన గ్రామ సభలు

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన గ్రామ/ వార్డు సభలకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరై ప్రభుత్వం ప్రారంభించనున్న నాలుగు పథకాలకు సంబంధించి తమ దరఖాస్తులు అందచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా గత నాలుగు రోజులుగా గ్రామ సభలు 12,861, వార్డు సభలు 3,487 మొత్తం 16,348 నిర్వహించడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ గ్రామ సభలలో పలువురు రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు. ఇకపోతే రైతు భరోసా లెక్క తేలింది. రాష్ట్రవ్యాప్తంగా సాగుకు యోగ్యమైన భూములు 1.49 కోట్ల ఎకరాలు ఉన్నట్టు అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. వీటికి సీజన్?కు ఎకరాకు రూ.6 వేల చొప్పున రైతు భరోసా ఇచ్చేందుకు మొత్తం రూ.8,900 కోట్లు అవుతుందని అంచనా వేశారు. ఈ మేరకు నిధులు విడుదల చేయాలని ఆర్థిక శాఖకు ఇప్పటికే ఆదేశాలు వెళ్లినట్టు తెలిసింది. రైతు భరోసా కోసం ప్రభుత్వం నిధులు రెడీ చేసుకున్నది. ఇప్పటికే రూ.10 వేల కోట్ల మేర సేకరించింది. ఇందులో రైతు భరోసాకు అవసరమైన రూ.8,900 కోట్లు మంజూరు చేస్తూ ఆర్థిక శాఖ త్వరలోనే ఉత్తర్వులు ఇవ్వనున్నట్టు తెలిసింది. ఈ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అయితే ఏకకాలంలో కాకుండా ఎప్పటిలాగే విడతల వారీగా రైతు భరోసాను ప్రభుత్వం జమ చేయనుంది. ఎకరాకు రూ.6 వేల చొప్పున కోటి 49 లక్షల ఎకరాలకు ఇస్తే రూ.8,900 కోట్లు అవుతున్నది. గతంతో పోలిస్తే ఇది దాదాపు రూ.1,500 కోట్లు ఎక్కువ. ఏయే గ్రామాల్లో సాగుకు యోగ్యంకాని భూముల డిజిటల్ బ్లాకింగ్ పూర్తయిందో, ఆ గ్రామాల్లో ఎకరా వరకు భూములున్న రైతులకు ఈ నెల 26న పెట్టుబడి సాయం అందనుంది. ఇలా విడతల వారీగా పూర్తి స్థాయిలో నిధులను 15 రోజుల్లోగా రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. అయితే టీజీబీలో ఏపీజీవీబీ విలీనం నేపథ్యంలో ఆయా బ్యాంకుల్లో ఖాతాలు ఉన్న రైతులకు పెట్టుబడి సాయం జమ చేస్తే టెక్నికల్?సమస్యలు వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వం గుర్తించింది. ఒకవేళ ఈ నెల 25 కల్లా ఆ బ్యాంకు నుంచి క్లారిటీ వస్తే ఆ మరుసటి రోజు యథావిధిగా నిధులు జమ చేస్తామని, లేదంటే ఆ ఖాతాదారులకు తర్వాత జమ చేస్తామని ఉన్నతాధికారులు వెల్లడించారు. వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రాళ్లు, రప్పలు, కొండలు, వెంచర్లు, హైవేలు, ఇరిగేషన్, ఇతర ప్రభుత్వ అవసరాల కోసం తీసుకున్న భూముల లెక్క తేల్చారు. ఇలాంటివి 3 లక్షల ఎకరాలకు పైగా ఉన్నట్టు గుర్తించారు. గ్రామ సభలు నిర్వహించి, ఆ భూముల సర్వే నెంబర్లను ఆన్‌లైన్‌లో బ్లాక్‌చేస్తున్నారు.

# కాంగ్రెస్ పాలనపై అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలు పోల్చుకుని చూస్తున్నారని, గత పాలనలో ప్రజలు ఒక్కరోజు కూడా కష్టాలు పడలేదన్నారు.కాంగ్రెస్ అబద్ధసే హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న గ్రామసభల్లో ప్రజలు కాంగ్రెస్‌పై తిరుగబడుతున్నారని అన్నారు. ప్రజాపాలనలో గత సంవత్సరం డిసెంబర్ నెలలో కోటి ఆరు లక్షల మంది దగ్గర దరఖాస్తులు తీసుకోగా, వాటిని బుట్టదాఖలు చేసి మళ్లీ దరఖాస్తులు కోరడంతో కేవలం జిరాక్స్ సెంటర్ల వారు మాత్రమే బాగుపడుతున్నారని వ్యాఖ్యానించారు. గ్రామసభల్లో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీరు వల్ల ప్రజలు అధికారులపై తిరగపడుతున్నారని, దీనివల్ల అధికారులు ఇబ్బందులు పడాల్సి వస్తున్నదన్నారు. గ్రామ సభలకు కాంగ్రెస్ మంత్రులు, శాసనసభ్యులు ఎందుకు హాజరవడం లేదని నిలదీశారు. సోషల్ మీడియాపై కేసులు పెట్టడం, జైళ్లకు పంపడంపై దృష్టి తగ్గించి పాలనపై దృష్టి సారించాలని రేవంత్ సర్కార్‌కు హితవు పలికారు. ప్రభుత్వ ఏడాది పాలనలో రూ. లక్షా 40 వేల కోట్లు అప్పులు తెచ్చారన్నారు. గ్రామాల, పట్టణాల అభివృద్ధికి కొత్తగా నిధులివ్వకపోగా గతంలో బిఆర్ఎస్ ఇచ్చిన నిధులను నిలిపివేశారన్నారు. కాంగ్రెస్ నేతల మాటలు కోటలు దాటుతున్నాయని, చేతలు మాత్రం గడుప దాటడం లేదన్నారు. బిఆర్ఎస్ ప్రణాళికాబద్ధంగా పనిచేయడం వల్ల గ్రామాలు పట్టణాలు వృద్ధి సాధించాయన్నారు. దేశంలో 3 శాతం కన్నా తక్కువ జనాభా ఉన్న తెలంగాణకు స్వచ్ఛతలో 30 శాతం అవార్డులు వచ్చాయన్నారు. సమష్టి కృషితోనే ఇది సాధ్యపడిందన్నారు. బిఆర్ఎస్ పాలనలో ఎప్పుడు ఆడ బిడ్డలు నీటికోసం బిందెలు, కుండలతో రో÷-డడెక్కలేదన్నారు. తెలంగాణలో ప్రస్తుతం క్రైమ్ రేట్ పెరిగిందని, మహిళలపై అత్యాచారాలు పెరిగిపోయాయని, గాలి మోటార్లలో తిరుగుతున్న మంత్రులు, ముఖ్యమంత్రి ప్రజా సమస్యలను గాలికి వదిలేశారన్నారు. కోటి 67 లక్షల మంది మహిళలు మహాలక్ష్మి పథకం క్రింద ఇచ్చే రూ.2500 కోసం ఎదురుచూస్తున్నారన్నారు. తులం బంగారం ఎటుపాయె అన్నారు.100 రోజుల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తామని 400 రోజులు గడిచినా ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు.ఈ కార్యక్రమంలో పారర్టీ నాయకులు చల్మెడ లక్ష్మీనర్సింహారావు, మాజీ ఎంఎల్ఏ సుంకె రవిశంకర్, పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ ఛైర్‌పర్సన్లు జిందం కళచక్రపాణి, రామతీర్థపు మాధవిరాజు, కౌన్సిలర్లు ఇతరులు పాల్గొన్నారు.

# గత పదేళ్లలో బిఆర్ఎస్ చేసిందేమి లేదు

(మొదటి పేజీ తరువాయి)



కాంగ్రెస్ జవాబుదారీతనంపై పెట్టుబడిదారులకు నమ్మకం ఉందన్నారు. రైజింగ్ 2050 నినాదం గేమ్ చెంజర్‌గా మారిందన్నారు. తనకి తాను సుపర్ స్టార్‌గా చెప్పుకునే కేటీఆర్ పదేండ్లలో ఎన్ని పెట్టుబడులు తెచ్చారని ప్రశ్నించారు. కేసీఆర్ పదేండ్ల కాలంలో 27 వేల కోట్లు మాత్రమే పెట్టుబడులు తెచ్చారని అన్నారు. కేసీఆర్‌కు విజన్ లేకపోవడం వల్లే రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు గుప్పించారు. ఇకపోతే కేసీఆర్ ఫోటోను పెట్టుకుంటా.. నాకు ఇష్టమైతేనే రేవంత్ రెడ్డి ఫోటో పెడతా ' అంటూ పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సీరియస్ అయ్యారు. గూడెం మహిపాల్ రెడ్డి మాటలను తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే వ్యాఖ్యలపై కమిటీ రిపోర్ట్ ఇస్తుందని తెలిపారు. కాంగ్రెస్‌లో కొత్తగా చేరిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో కొంత సమస్య ఉందని.. కమిటీ వేశామని.. కమిటీ అన్ని విషయాలపై అధ్యయనం చేస్తుందని పీసీసీ చీఫ్ చెప్పారు. కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారన్న అంశంపై కూడా కమిటీ అధ్యయనం చేస్తుందని చెప్పారు. పార్టీలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. గతంలో ఎమ్మెల్యేల ద్వారానే లబ్దిదారుల ఎంపిక జరిగిందని తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గంలో పాత కొత్త ఇబ్బందులు ఉన్నాయన్నారు. అలాగే ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడిన అంశాలను కూడా పరిశీలిస్తున్నామన్నారు. కమిటీ పరిశీలన తర్వాత సరైన నిర్ణయం తీసుకుంటామని పీసీసీ చీఫ్ వెల్లడించారు.

# దేవాదుల ఎత్తిపోతల పథకం నియోజకవర్గ వరప్రసాదం

- కాలువల నిర్మాణం, మరమ్మత్తులు చేపట్టాను
- గత ప్రభుత్వంలో ఎమ్మెల్సీగా ఉన్నప్పుడే 105కోట్లతో 3లిఫ్ట్ లకు మంజూరు తెచ్చాను
- 3 లిఫ్ట్‌లలో లిఫ్ట్-3 పనులను నేడు ప్రారంభించుకున్నాం
- 6 నెలలో పూర్తి చేసి పంట పొలాలకు సాగు నీరు అందిస్తాను
- 21వేల కోట్ల రుణ మాఫీ, సన్నాలకు రూ.500 బోనస్







**హనుమకొండ, జనవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఉమ్మడి రాష్ట్రంలో భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు వర్షాబావ ప్రాంతాలైన స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి, వర్ధన్నపేట, జనగామ, ఆలేరు నియోజకవర్గాలకు సాగు నీరు అందించేందుకు దేవాదుల ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టానని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ధర్మసాగర్ మండలం ధర్మపురం, మలక్ పల్లి గ్రామాల మధ్య ఏర్పాటు చేయనున్న మల్లన్న గండి ఎత్తిపోతల పథకం ద్వారా లిఫ్ట్ -3 పంపు హౌస్, పైప్ లైన్ నిర్మాణపనులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేవాదుల ఎత్తిపోతల పథకం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ వరప్రదాయినిగా మారిందని తెలిపారు. దేవాదుల ఎత్తిపోతల పథకం లేకపోతే స్టేషన్ ఘనపూర్ ఎడారిగా మారేదని అన్నారు. గత 30ఏళ్లుగా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ.... నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తున్నానని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గంతో పాటు తీవ్ర వర్షబావ పరిస్థితులను ఎదుర్కొంటున్న పాలకుర్తి, వర్ధన్నపేట, జనగామ, చేర్యాల నియోజకవర్గాలకు సాగు నీరు అందించాలనే ఉద్దేశ్యంతో దేవాదుల ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టానని వెల్లడించారు. గత ఎమ్మెల్యే పట్టించుకోక పోవడం వల్ల నియోజకవర్గంలో పూర్తిస్తాయిలో సాగు నీరు అందలేక పోయిందని అన్నారు. నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత ఇప్పటికీ 6సార్లు అధికారులతో సమీక్షా సమావేశాలు ఏర్పాటు చేసి కాలువల నిర్మాణం, కాలువల మరమ్మత్తు, తూములు, యూటీలు, ఓటిలు ఏర్పాటు, పంపు హౌస్ ల నిర్మాణం వంటి పనులను వేగవంతం చేసానని మరో 18నెలలో నియోజకవర్గం లోని ప్రతీ ఎకరానికి గోదావరి జలాలు అందిస్తానని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో ఎత్తులో ఉన్న వేలేరు, ధర్మసాగర్, జఫర్ గడ్ మండలాలకు సాగు నీరు అందించాలని ఎమ్మెల్సీగా ఉన్నప్పుడే 105కోట్లతో 3లిఫ్ట్ ల ఏర్పాటుకు మంజూరు తీసుకువచ్చానని తెలిపారు. అందులో భాగంగానే నేడు లిఫ్ట్ -3 పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. ఈ పనులను 6నెలలో పూర్తి చేసి వానాకాలం లోగ వంగాలపల్లి, ధర్మపురం, మలక్ పల్లి, వెంకటాపూర్ గ్రామాల చెరువులు నింపి పంట పొలాలకు గోదావరి జలాలు అందిస్తానని హామీ ఇచ్చారు. అయితే దీనికి రైతుల సహకరించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయానికి పెద్ద పీట వేస్తున్నారని అన్నారు. ఒక్క ఏడాదిలోనే 25లక్షల మందికి 21వేల కోట్ల రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు. రైతులను ప్రోత్సాహించాలని సన్నాలకు రూ. 500 బోనస్ ఇచ్చిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలిపారు. జనవరి 26నుండి వ్యవసాయం చేసే ప్రతీ ఎకరానికి రైతు భరోసా అందించనున్నట్లు తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలు నాపై నమ్మకంతో నన్ను ఎమ్మెల్యేగా గెలిపించారాని ప్రజలకు ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని నెరవేర్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఒక్క ఏడాదిలోనే రూ. 750 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు మంజూరు తీసుకువచ్చానని పేర్కొన్నారు. గత పాలకులు అవినీతి, అక్రమాలకు నియోజకవర్గాన్ని అడ్డాగా మార్చారాని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను కూడా అమ్ముకున్నారని ఆరోపించారు. అభివృద్ధికి అడ్డం పడేవారిని, అవినీతికి పాల్పడేవారిని దూరం పెట్టాలని సూచించారు. నీతి నిజాయితీతో పని చేస్తనే తప్పు అవినీతికి పాల్పడనని అలాంటి వారిని ప్రోత్సా హించానని వెల్లడించారు. నాకు దేనిమీద ఆశలేదని నియోజక వర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం, పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడమే ధ్యేయంగా పని చేస్తున్నానని వెల్లడించారు. నీటిపారుదల శాఖ ఎస్సీ, ఈఈ, డిఈలు ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డిసిసిబి బ్యాంక్‌నీ ఆకస్మికంగా తనిఖీ చేసిన టేస్కాబ్ ఛైర్మన్ రవీందర్ రావు



**హనుమకొండ, జనవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని సహకార కేంద్ర బ్యాంక్ (డిసిసిబి) బ్యాంక్ నీ తెలంగాణ రాష్ట్ర కో- ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ ఛైర్మన్ మార్నేనీ రవీందర్ రావు ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్బంగా రుణమాఫి 2024 కింద లబ్ధి పొందిన రైతులకు తిరిగి కొత్త పంట రుణాలు ఇవ్వాలని, బంగారం రుణాలు,లోన్ రికవరీ పై దృష్టి సారించాలని బ్యాంక్ సిబ్బందికి సూచనలు ఇవ్వడం జరిగింది. వీరి వెంట బ్యాంక్ అధికారులు,సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఎక్సైజ్ దాడుల్లో ఇద్దరు అరెస్ట్, ఒక బైక్, 20 లీటర్ల గుడుంబా స్వాధీనం





**పరకాల, జనవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** గుడుంబా నిర్మూలన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గీసుకొండ మండలం జాన్ పాక లో రూట్ వాచ్ నిర్వహిస్తుం డగా.., గుడుంబా రవాణా చేస్తున్న పైడిపల్లి కి చెందిన సింగారం జనార్దన్ ను అరెస్ట్ చేసి అతని వద్దనుండి 10 లీటర్ల గుడుంబా, ఒక బైక్ ను స్వాధీనం చేసుకొని, జాన్ పాక లో నిర్వహించిన దాడి లో బానోత్ స్వప్న ను అరెస్ట్ చేసి ఆమె వద్ద నుండి 10 లీటర్ల గుడుంబా ను స్వాధీనం చేసుకొని, గుడుంబా తయారీ కై నిల్వ ఉంచిన 200 లీటర్ల షుగర్ పానకం ను ధ్వంసం చేయడం జరిగిందని ఎక్సైజ్ సీఐ తాతాజీ తెలిపారు.ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐలు జ్యోతి, పద్మ, సిబ్బంది లక్ష్మణ చారి, శ్రీనివాస్, సమ్మ య్య, విజయ్ కుమార్, రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న టీజీ క్యాబ్ ఛైర్మన్ రవీందర్ రావు





**హనుమకొండ, జనవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా మల్లంపల్లి నూతన మండల ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి సీతక్క రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ , మహబూబాద్ ఎంపీ బలరాం నాయక్ తో కలిసి పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ ఛైర్మన్ మార్నేనీ రవీందర్ రావు ఈ సందర్బంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 500 మెట్రిక్ టన్నుల గోదాంనీ మంత్రి, ఎంపీ తో కలిసి ఛైర్మన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ రవి చందర్, డీసీసీబీ డైరెక్టర్ గోపాల్ రావు, పాక్స్ ఛైర్మన్ సత్తి రెడ్డి,జిల్లా అధికారులు, డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి వ్యక్తికి, ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు




**పరకాల, జనవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామసభల ద్వారా సంక్షేమ పథకాలు అమల్లో భాగంగా శు క్రవారం 9,10 11, 21 వార్డులకు మాదారం కాలనీ ప్రాథమిక పాఠశాల ఆవరణలో గ్రామసభ నిర్వహించడం జరిగిందని పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత-రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ సుష్మ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, జాబితాలో పేరుని రాలేదని ఆందోళన చెందవలసిన అవసరం లేదని, లేనివారు నూతనంగా మున్సిపల్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద దరఖాస్తులు అందజేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏం సి ఛైర్మన్ రాజిరెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ విజయ పాల్ రెడ్డి, కౌన్సిలర్ సభ్యులు ఆర్పీ జయంతి లాల్, బెజ్జంకి పూర్ణ చారి, పశు వుల లావణ్య-రమేష్, పోరండ్ల సంతోష్, సిఐ క్రాంతి కుమార్, తాసిల్దార్ భాస్కర్, కో-ఆప్షన్ సభ్యులు ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి, మున్సిపల్ ఏఈ రంజిత్, ఆర్ వో రఘు, ఏఈఓ శైలజ, మెప్మా ఎడిఎంసి సతీష్, జూనియర్ అసిస్టెంట్లు శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, వార్డు ఆఫీసర్లు, మెప్మా ఆర్పీలు, హెల్త్ సిబ్బంది, కాలనీవాసులు, ప్రజలు పాల్గొన్నారు


## 47వ డివిజన్ బీసీ సెల్ అధ్యక్షులుగా వలిశెట్టి సాయినాథ్ పటేల్ నియామకం



**హనుమకొండ, జనవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు బొమ్మతి విక్రమ్ 47 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ అజ్గర్ ఆధ్వర్యంలో 47 వ డివిజన్ బీసీ సెల్ అధ్యక్షులుగా వలిశెట్టి సాయినాథ్ పటేల్ ను నియమించారు. ఈ మేరకు ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి నియామాక పత్రాలు అందజేశారు. నాకు ఈ పదవి రావడానికి సహకరించిన 47 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు అందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. స్థానిక ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ఇచ్చిన ప్రతి ఆదేశాన్ని తూచా తప్పకుండా పాటిస్తూ.. 47 వ డివిజన్ అభివృద్ధి కోసం, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి అందరి సహకారం తీసుకుంటూ ముందుకు వెళ్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, ఆరోగ్యానికి దోహదం: ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**హనుమకొండ, జనవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** క్రీడలు మానసిక ఉల్లాసనికి, శారీరక ఆరోగ్యానికి దోహదపడతాయని, క్రీడాలతో నూతన ఉత్తేజం కలుగుతుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. జఫర్ గడ్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్ వేసి ఫైనల్ మ్యాచ్ ను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్రీడాల పట్ల యువత ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు. యువత చదువులోనే కాకుండా క్రీడల్లోనూ రాణించాలని, శారీరక, మానసిక దృఢత్వాని పెంచుకోవాలని తెలిపారు. క్రిడలలో గెలుపు ఓవటములు సహజమని, గెలుపును స్ఫూర్తిగా తీసుకుని క్రీడలలో ముందుకు వెళ్లాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, క్రీడాకారులు, యువకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మోడల్ స్కూల్‌ను తనిఖీ చేసిన పానల్ టీం బృందం

**మొగులపల్లి, జనవరి 24 (పీసీడబ్ల్యూ న్యూస్):** మండలంలోని కొరిక్షాల మోడల్ స్కూల్లో. పానల్ టీం సభ్యుల బృందం శు క్రవారం రోజున తనిఖీ చేశారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తాళ్లపల్లి రాకేష్ ను విద్యార్థుల విద్యా బోధనపై అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని రిజిస్టార్లను, ఉపాధ్యాయుల విద్య బోధన విధానాన్ని, పరిశీలించి ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. పాఠశాల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. పానల్ టీం సభ్యులు జి కుమార్ ఎస్ దేవకి ఎం కృష్ణ, ఇ. తిరుపతిని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాకేష్ తో పాటు ఉపాధ్యాయ బృందం పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన వేలేరు మాజీ ఉప సర్పంచ్, కాంగ్రెస్ నేత సద్దాంహుస్సేన్



**హనుమకొండ, జనవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** వేలేరు గ్రామానికి చెందిన డబ్బేట బొందయ్య మృతిచెందగా.., ఈ విషయం తెలుసుకుని శుక్రవారం వేలేరు మాజీ ఉప సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సద్దాం హుస్సేన్ వారి మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట స్టే?ఘనపూర్ యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ ఉపాధ్యక్షులు అక్కల ప్రశాంత్, సీనియర్ నాయకులు, శాలపల్లి గ్రామ అధ్యక్షులు కూరపాటి శంకర్,అక్కల శంకర్,యువ నాయకులు కుర్సపెల్లి అజయ్, మోతె శివప్రసాద్, కుల సంఘ పెద్దలు తదితరులు ఈ పరామర్శలో ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో బైక్ పై నుండి పడి యువతి దుర్మరణం....



**కరీంనగర్ జిల్లా, జనవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** నేడు కరీంనగర్ నుండి మానకొండూర్ వెళ్తున్న కరీంనగర్ డిసిసి అధ్యక్షులు మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డికి మార్గమధ్యంలో రోడ్డు ప్రమాదంలో బైక్ పై నుండి పడి యువతి అక్కడికక్కడే మృతిచెందగా అంబులెన్స్ కు సమాచారం అందించి మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించడం జరిగింది.

## గందరగోలంగా మారిన గ్రామసభ



**మొగుళ్లపల్లి, జనవరి 24 (పీసీడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణంలో జరిగిన గ్రామసభలో. అనర్హులను ఎంపిక చేశారు అంటూ గ్రామసభలో గందరగోళం. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రానసభ గందరగోళంగా మారింది. శుక్రవారం రోజున మొగుళ్లపల్లిలో మండల స్పెషల్ ఆఫీసర్ సునీత, తహసీల్దార్ జాలి సునీత, ఏపీఓ అలీ, ఆర్ ఐ, సురేందర్ రెడ్డి, చిట్యాల ఎఎంసి వైస్ చైర్మన్ మహ్మద్ రఫీ గ్రామసభకు హాజరయ్యారు. గ్రామసభను గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్. టెక్నికల్ అసిస్టెంట్ తిప్పారపు రాము, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు రైతు ఆత్మీయ భరోసాలకు అర్హులైన లబ్ధిదారుల జాబితాను ప్రకటించడంతో సభలో గందరగోళం తలెత్తింది. సభకు వచ్చిన కొందరు. అర్హులైన వారికి కాకుండా అనర్హులను ఎంపిక చేసారంటూ. ఉద్యోగస్తులకు, భూములు ఉన్నవారికి, మళ్ళీ పథకాలు అందిస్తారా. ఫైనల్ లిస్ట్ కానప్పుడు వారి వివరాలు ఎందుకు సేకరించారని అర్హత జాబితా పై అభ్యంతరాలు తెలుపుతూ. అర్హులైన వారిని ఎందుకు గుర్తించలేదని గందరగోళం చేశారు. మరోవైపు జాబితాలో పేర్లు లేని వారి నుండి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. సభ సజావుగా జరిపించేందుకు అధికారులు నచ్చజెప్పే ప్రయత్నం చేసిన వినకపోవడంతో చేసేదేంలేక అధికారులు గ్రామసభ నుండి వెళ్ళిపోయారు. ఈకార్యక్రమంలో. గ్రామ ప్రజలు అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## న్యాయ వాదుల బాల్ బ్యాట్మెంటన్ స్పోర్ట్ సెక్రటరీ టీమ్ విజయం

**కరీంనగర్ టౌన్ జనవరి 24(పిసి డబ్ల్యూ న్యూస్):** రిపబ్లిక్ డే ను పురస్కరించుకొని న్యాయవాదుల బాల్ బ్యాట్మెంటాన్ పోటీలను కరీంనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. శుక్రవారము జిల్లా కోర్టు ఆవరణలోని బాల్ బ్యాట్మెంటన్ పోటీలను ప్రారంభించగా ఏడు టీమ్ లుగా ఏర్పడి పోటీలు జరుగగా ఫైనల్ లో డిజె 11 పై స్పోర్ట్స్ సెక్రెటరీ టీమ్ విజయం సాధించింది. స్పోర్ట్ సెక్రటరీ టీమ్ లో మంద రవీందర్, కొట్టే తిరుపతి, గోనేపల్లి శ్రీనివాస్ , జ్ఞానేశ్వర్, పెంచాల విశాల్, రామాంజనేయులు, నోనూ రాజ్, పేరుక రంగయ్య, ఎం శ్రీధర్, శేఖర్ ల జట్టు విజయం సాధించింది. డిజే 11 టీమ్ లో సయ్యద్ మోబిన్, జిత్తు సృజాన్, గొంటి మధు, ఎస్ వేణు, ఆర్ ఈశ్వర్, కొత్త ప్రకాశ్, గుజ్జ సతీష్, ఆర్ దేవేందర్, జూలూరి శ్రీరాములు, గౌతం రాజు లు రన్నర్స్ గా నిలిచారు. కార్యక్రమంలో కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి లు పీవి రాజ్ కుమార్, బెతి మహేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. బాల్ బ్యాట్మెంటన్ ఇన్చార్జి గా గుడిపాటి సత్యం రెడ్డి వ్యవహరించారు. విజేతలను రిపబ్లిక్ డే రోజున జిల్లా జడ్జి బి. ప్రతిమ బహుమతులను అందజేస్తారు.





## గణతంత్ర దినోత్సవం రోజు అంబేద్కర్ చిత్ర పఠంతో జాతీయ జెండాను ఎగురవేయాలి: దళితరత్న మద్దెల గిరి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,జనవరి 24,(పిసిడబ్ల్యూ న్యూస్):** జనవరి 26న మన భారతదేశ రాజ్యాంగం అమలైన రోజును పురస్కరించుకొని 76 వ గణతంత్ర దినోత్సవం రోజున బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటో తో జాతీయ జెండాను ఆవిష్కరణ చేయాలనీ సామాజిక కార్యకర్త మద్దెల గిరి ప్రజలకు పిలుపునిచ్చారు, ప్రతిరోజూ పాఠశాలల్లో చేసే ప్రార్థన స్థానంలో రాజ్యాంగ పీటికను ప్రతిజ్ఞ చేయించాలని, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయలు, పాఠశాలతో పాటు అన్ని సంస్థలో అంబేద్కర్ చిత్రపటం తప్పకుండా ఉండాలన్నారు,రేపు జనవరి 26 న జరుపుకోబోయే గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా రాజ్యాంగం గురించి ఉపన్యాసం లో వివరంగా విద్యార్థులకు అర్థమయ్యే విదంగా చెప్పాలి అని అన్నారు.

## "మానకొండూర్"ను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం...

- డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం
- సుడా చైర్మన్ కోమటిరెడ్డితో కలిసి ఎమ్మెల్యే కవ్వంపల్లి క్షేత్రస్థాయి పర్యటన...



**మానకొండూర్, జనవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** మానకొండూర్ ను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం అంటూ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఆయన శాతవాహన పట్టణ అభివృద్ధి సంస్థ (సుడా) చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో కలిసి మానకొండూర్ పంచాయతీ పరిధిలోని డ్రైనేజీ వ్యవస్థ మరియు మినీ టాంక్ బండ్ పై చేపట్టిన సుందరీకరణ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక గురుకుల పాఠశాలను సందర్శించి, విద్యార్థుల అవసరాలను సమీక్షించారు.డ్రైనేజీ సమస్యపై ప్రత్యేక దృష్టి.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ, "కరీంనగర్–వరంగల్ ప్రధాన రహదారిపై డ్రైనేజీల లేమి కారణంగా వర్షపు నీరు రహదారిపైకి చేరి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. డ్రైనేజీ నిర్మాణం ద్వారా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించవచ్చు" అన్నారు.సుడా నిధుల ద్వారా విడతల వారీగా పనులను పూర్తి చేసి, డ్రైనేజీ సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని స్పష్టం చేశారు.చెరువు కట్ట పనులపై విమర్శలు:మినీ టాంక్ బండ్ సుందరీకరణ పనులు అసంపూర్తిగా ఉండడమే కాకుండా నాసిరకంగా పూర్తి చేయడం వల్ల ప్రజాధనం వృథాగా పోయిందని ఎమ్మెల్యే ఆరోపించారు. అసంపూర్తి పనులకు పూర్తి బిల్లులు తీసుకున్న కాంట్రాక్టర్ పై తగిన చర్యలు తీసుకునేందుకు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆయన వెల్లడించారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మానకొండూర్ అభివృద్ధి పట్ల చూపిస్తున్న కృషిని ఎమ్మెల్యే కవ్వంపల్లి ప్రశంసించారు. మానకొండూర్ లో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం నిధులు కేటాయించడమే కాకుండా, చెరువు కట్ట సుందరీకరణకు ప్రత్యేక శ్రద్ధ చూపడం అభినందనీయమని చెప్పారు. గురుకుల పాఠశాల విద్యార్థుల సౌకర్యం కోసం హైమాస్ లైట్లు ఏర్పాటు చేయడం వంటి చర్యలు నరేందర్ రెడ్డి దూరదృష్టికి నిదర్శనమని పేర్కొన్నారు.సుందరీకరణలో భాగంగా మినీ టాంక్ బండ్ కు కొత్త ఆకర్షణలను జోడిస్తామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. బతుకమ్మలు, వినాయక నిమజ్జనాల కోసం ఈ చెరువును మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలను తొలగించేందుకు రూ. 2 లక్షలు కేటాయించామని, అలాగే మానకొండూర్ లో డ్రైనేజీ వ్యవస్థ కోసం రూ. 22 లక్షలు మంజూరు చేశామని వివరించారు.గురుకుల పాఠశాల వద్ద విద్యార్థుల సౌకర్యం కోసం రెండు హైమాస్ లైట్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. విద్యార్థులు రాత్రిపూట సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని వివరించారు.మానకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మ్రి ఓదెలు యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, చలిగంటి సంపత్, ఇర్ఫాన్, కనుకం అశోక్, కోంద్ర సురేశ్, నాగిశెట్టి రాజయ్య,మహేందర్, ఆర్.శ్రీనివాస్ రెడ్డి, బండి మల్లేషం గౌడ్ పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూములు రేషన్ కార్డులు అందించాలి

- బిజెపి రాష్ట్ర నాయకులు తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు సొల్లు అజయ్ వర్మ, రాష్ట్ర నాయకులు పుల్లెల పవన్ కుమార్



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, జనవరి 24(పీసీడబ్ల్యూ న్యూస్):** అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు, తెల్ల రేషన్ కార్డులు ఏ షరతులు లేకుండా అందజేయాలని తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు సొల్లు అజయ్ వర్మ, బిజెపి రాష్ట్ర నాయకులు డా.పుల్లెల పవన్ కుమార్ అన్నారు. ప్రజా పాలన పేరుతో ఇంటింటా సర్వే చేసి అప్లికేషన్లు పెట్టుకున్నటువంటి ప్రజలందరికీ వారి ఇంటికి వెళ్లి పరిశీలన చేసి లేనివారికి వెంటనే అందించాలి. గ్రామసభల ద్వారా మాయ మాటలు చెప్పి మోసం చేస్తున్నారు. పార్టీలకు అతీతంగా గ్రామాలలో నివసిస్తున్నటువంటి ప్రజలందరికీ నీడలేని వారికి పెంకుటిల్లు ఉన్నవారికి గుడిసెలు ఉన్నవారికి వెంటనే డబుల్ బెడ్ రూమ్ లు అందించాలా లేని పక్షంలో ప్రజల పక్షాన పోరాడుతాం అని అన్నారు. తెల్ల రేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలి కార్డులు లేక చాలా ఇబ్బందుల పాలవుతున్నారు, ఇంతకుముందున్నటువంటి కెసిఆర్ ప్రభుత్వం మాయమాటలు చెప్పి ప్రజలకు డబుల్ బెడ్ రూములు ఇస్తానని తెల్ల రేషన్ కార్డులు అందిస్తామని గత పది సంవత్సరాలు పరిపాలించి చివరికి అప్పులపాలు చేసినటువంటి చరిత్ర కేసీఆర్ కానీ ఇప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వం వెంటనే ఏ షరతులు లేకుండా నేరుగా ప్రజా పాలన అనే పేరుతో ముందుకు వెళుతున్నటువంటి ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాం కానీ ఈ గ్రామ సభలు పెట్టి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి అసలు ఎవరికీ వస్తాయో రావో అనే పరిస్థితుల్లో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. కాబట్టి వెంటనే గ్రామాలలో నివసిస్తున్నటువంటి వారందరికీ తెలంగాణ రాష్ట్రంలో ఎంతమంది ఉన్నారో వారికి వెంటనే డబుల్ బెడ్ రూమ్ లు తెల్ల రేషన్ కార్డులను మంజూరు చేయాలని ఈ ప్రభుత్వాన్ని అధికారులను కోరుతున్నాం. లేనిపక్షంలో ప్రజల పక్షాన ఉండి వారికి ఉండడానికి ఇల్లు తినడానికి తెల్ల కార్డు ద్వారా ఆరోగ్యశ్రీ, బియ్యం ఇంకా వచ్చేటువంటి సంక్షేమ పథకాలు వచ్చేంతవరకు వారిపక్షాన ఉండి పోరాటం చేస్తామని డిమాండ్ చేశారు.

## కార్మిక హక్కుల కోసం పోరాడే శక్తులను బలోపేతం చేద్దాం...

- ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్
- రాష్ట్ర రెండవ మహాసభను జయప్రదం చేయండి
- PSCWU రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్





**గోదావరిఖని,జనవరి 24,(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ TUCI రాష్ట్ర రెండవ మహాసభ ప్రచారాన్ని జనవరి 24, శుక్రవారం రోజున గోదావరిఖని పట్టణంలో వివిధ కాంట్రాక్టు సెక్షన్లలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా PSCWU రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ హాజరై మాట్లాడుతూ,సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల హక్కుల కోసం వారి సౌకర్యాల కోసం గత 25 సంవత్సరాలుగా మన సంఘం అనేక పోరాటాలు అనేక సమ్మెలు అనేక ఆందోళనలు నిర్వహించింది తుమ్మితే ఊడిపోయే ముక్కు అని మాట్లాడిన స్థాయి నుంచి కాంట్రాక్ట్ కార్మికులు కూడా సింగరేణిలో భాగమే అనే స్థాయికి చేరుకున్నాం అయినప్పటికిని ఇంకా కాంట్రాక్టు కార్మికుల జీవితాల్లో వెలుగులు రాలేదు. చాలీచాలని వేతనాలు, చట్టబద్ధ సౌకర్యాలు లేక ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి సంస్థలో కాంట్రాక్టు కార్మికుల బతుకులు కొట్టుమిట్టాడుతూనే ఉన్న పరిస్థితి ఉన్నది. ఈ క్రమంలోనే మన సంఘం దేశవ్యాప్త బొగ్గు పరిశ్రమలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను ఐక్యం చేసే క్రమంలో దేశవ్యాప్త కార్మిక సంఘ నిర్మాణంలో భాగంగా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా గా ఆవిర్భావం చెంది ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకత్వంలో సింగరేణిలో మరొక్కసారి ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది.గత ప్రభుత్వ కాలంలో ఒక్క పైసా వేతనం కాంట్రాక్ట్ కార్మికులకు పెంచలేదు. గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచుతామని అధికారంలోకి వచ్చి నెల రోజుల్లో అమలు చేస్తామని హామీ కూడా ఇచ్చింది. అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయినప్పటికీనీ వేతనాలు పెంచలేదు. లాభాల్లో మాత్రం 5,000 రూపాయలు కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చి అల్ప సంతోషాన్ని మాత్రమే ఇచ్చింది. సోలార్ తదితర డిపార్ట్మెంట్లలో ఈ ఐదువేల రూపాయలు అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన ఇవ్వలేదు. వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. సింగరేణి ప్రతిష్టాత్మకంగా సోలార్ పవర్ ప్లాంట్ ని ఏర్పాటు చేసింది. కానీ అందులో పని చేస్తున్నటువంటి కార్మికులకి, కాంట్రాక్ట్ కార్మికులకు ఇస్తున్న జీవో అమలు చేయడం లేదు, సింగరేణి మాత్రం నాకు సంబంధం లేదు అన్నట్లుగా వ్యవహరిస్తున్నది. సింగరేణిలో 30 సంవత్సరాలకు పైగా సింగరేణి వేబ్రిడ్జిల వద్ద పనిచేస్తున్న బొగ్గు లారీ లోడింగ్ అన్లోడింగ్, కోల్ ట్రాన్స్ఫర్ట్, నర్సరీ, సులబ్, లాంటి ఎన్నో విభాగాల కాంట్రాక్టు కార్మికులకు ఇప్పటికీ కనీస వేతనాలు వర్తించడంలేదు. వారిని కాంట్రాక్ట్ కార్మికులుగా యాజమాన్యం గుర్తించడంలేదు, వారికి కనీస వేతనాలు సీఎం పిఎఫ్ బోనస్ లాంటి కనీస హక్కులను సైతం అమలు చేయలని ముఖ్యమంత్రిని కోరుతున్నాం. కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతున్నాం, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత అనేకసార్లు ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (TUCI) ప్రతినిధి బృందంతో పాటు గౌరవ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ గుమ్మడి నరసయ్య గారి నేతృత్వంలో ప్రభుత్వానికి, గౌరవ మంత్రులకు ఎమ్మెల్యేలకు అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చాం. వేతనాలు పెంచాలని విజ్ఞప్తి చేశాం. అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం వేతనాలు పెంచుతామని అంటున్నాదే తప్ప ఇంతవరకు వేతనాలు పెంచే చర్యలు మాత్రం చేపట్టడంలేదు.గత రాష్ట్ర ప్రభుత్వం సింగరేణిలో ఖాళీగాఉన్న క్వాటర్సులను కూలగొట్టి ప్రభుత్వ సంస్థలకు అప్పజెప్పింది. ఇంకా మిగిలి ఉన్న క్వాటర్సులను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. క్వాటర్సులను కాంట్రాక్టు కార్మికులకు ఇవ్వాలని కోరుతున్నాం. ఈ క్రమంలోనే గతాన్ని సమీక్షించుకొని భవిష్యత్తు పోరాట కర్తవ్యాలను రూపొందించుకునే లక్ష్యంతో 31 జనవరి 2025 నాడు శుక్రవారం రోజున పోరాటాలకు పురిటిగడ్డగా ఉన్న ఇల్లందు పట్టణ కేంద్రంలో జరుపుకోబోతున్నది.భవిష్యత్తు పోరాట కర్తవ్యాలను రూపొందించుకునే లక్ష్యంతో జరుపుకుంటున్న ఈ మహాసభకు సింగరేణి వ్యాప్తంగా అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులు హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. PSCWU ఆర్ జీ వన్ అధ్యక్షులు కొయ్యడ శంకర్ రామగుండం రీజియన్ నాయకులు మాట్ల సమ్మయ్య, పులిపాక రాజేందర్,ఎర్రల సారయ్య, కలువల రాయమల్లు, ఎం వాసుదేవ రెడ్డి, ఆర్ శ్రీనివాస్, పి దీక్షకుమారి,డి రాంబాబు, మమత, లక్ష్మి, సాయి, హరి తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోనే పేదరికాన్ని జయించవచ్చు: ఎంఈఓ శ్రీదేవి



**ఖానాపూరం, జనవరి, 24(పీసీడబ్ల్యూ న్యూస్):** అశోక్ నగర్ ఎంపీపిఎస్ పాఠశాలలో ఎస్ఎస్సి మొదటి బ్యాచ్ పూర్వ విద్యార్థి నీలారపు రాజేందర్ ఎన్పి డిసిఎల్ ఎకౌంట్స్ ఆఫీసర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై మరియు బెల్ట్ లను బహుకరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ధనసరి శ్రీదేవి ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ చదువుతోనే పేదరికాన్ని జయించవచ్చు అని విద్యాశాఖ అధికారి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాతలైనటువంటి పూర్వ విద్యార్థి నీలారపు రాజేందర్ మరియు పూర్వ ఉపాధ్యాయుడైనటువంటి సిద్దోజు రాంబ్రహ్మం మరియు పిఎస్ హెచ్ఎం అయినటువంటి ఉప్పలయ్య అతిధులుగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ అశోక్ నగర్ పాఠశాలలో చదువుకునే పిల్లలకు వాళ్ళ విద్యాభివృద్ధికి ఎల్లవేళలా తోడుగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది పాఠశాలలో అత్యున్నతమైన ప్రమాణాలతో కూడినటువంటి లైబ్రరీని ఏర్పాటు చేస్తామని దానికోసం కృషి చేస్తామని మాట ఇవ్వడం జరిగింది. అదేవిధంగా భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధిలో తమ వంతు సహకారాన్ని ఎల్లప్పుడూ అందిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా దాతలను సన్మానించి అభినందించడం జరిగింది .ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ అశోక్ నగర్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ .శ్రీదేవి మేడం ,ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ కె . నర్సింహులు మరియు ప్రాథమిక పాఠశాల , ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.



# తెలంగాణ జిఎస్ ఆనంద్‌కు చేతులు చెయ్యి వేసి అభినందించిన కేంద్రమంత్రి



**కరీంనగర్, జనవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ కుల సంఘాల రాష్ట్ర అధ్యక్షులు వాకర్స్ ఇంటర్నేషనల్ వాకర్స్ సలహాదారులు తెలంగాణ జిఎస్ ఆనంద్ ఆధ్వర్యంలో కరీంనగర్ స్మార్ట్ సిటీ పార్కులో ఈరోజు ఇంటర్నేషనల్ వాకర్ అసోసియేషన్ గవర్నర్ సుధాకర్ రావు మల్టీ పర్పస్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మోహన్ రావు.. జ్యోతిరావు పూలే వాకర్స్ అసోసియేషన్. అధ్యక్షులు జి ఎస్ ఆనంద్ సంయుక్త ఆధ్వర్యంలో కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్‌నుకలిసి పుష్ప బోకను అందించి సన్మానం చేయడం జరిగింది.తెలంగాణలో మంచి అభివృద్ధి జరుగుతుందని..స్మార్ట్ సిటీ నిధులతో ఈ పార్కును మిగతా పార్కులను డెవలప్మెంట్ చేశారని. ప్రజలందరూ సంతోషిస్తున్నారని తెలంగాణ ఆనంద్ హిందీ ఇంగ్లీషులో భాషలో.వివరించారు.పక్కన.. కేంద్ర సహజ హోం శాఖ మాత్యులు. బండి సంజయ్. . బీసీ సంక్షేమ శాఖ.రాష్ట్ర మంత్రివర్యులు. పొన్నం ప్రభాకర్ వీరితోపాటు. కరీంనగర్ మేయర్ సునీల్ రావు కార్పొరేటర్లు. వాకర్ సంఘాల వివిధ ప్రతినిధులు కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో ప్రీ స్కూల్ యూనిఫాం పంపిణీ



**మొగుళ్లపల్లి,జనవరి 24(పీసీడబ్ల్యూ న్యూస్):** మొగుళ్ళపల్లి-2 అంగన్వాడి కేంద్రం లో ప్రీ స్కూల్ పిల్లలకి యూనిఫామ్ డిస్ట్రిబ్యూషన్ అన్నప్రాసన , అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల్ స్పెషల్ ఆఫీసర్ సునీత మేడం , ఎమ్మార్వో సునిత మేడం ,ఎంపీడీవో హుస్సేన్ సార్ పాల్గొని ప్రీ స్కూల్ పిల్లలకి (3 సంవత్సరాల నుంచి 6 సంవత్సరాలలోపు) యూనిఫామ్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి స్పెషల్ ఆఫీసర్ మేడం గారు మాట్లాడుతూ ప్రతిరోజు గర్భిణీ, బాలింతలు పిల్లలు అంగన్వాడీ కేంద్రంలో పోషకాహారం తీసుకోవాలని, అర్హులైన వారందరూ అంగన్వాడి సేవలను వినియోగించుకోవాలని ప్రతిరోజు అంగన్వాడి కేంద్రాలకు ప్రీ స్కూల్ పిల్లలను పంపించాలని దానివలన శారీరకంగా మానసికంగా పిల్లలు ఎదుగుదల బాగుంటుంది. వివరించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ రజిత, మాధవి, అంగన్వాడీ టీచర్స్, ఆయా గర్భిణీలు బాలింతలు, తల్లులు, అంగన్వాడి పిల్లలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథకాలను అర్హులకు అందించడమే ప్రజాప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**మొగుళ్లపల్లి, జనవరి 24 (పీసీడబ్ల్యూ న్యూస్):** మండలంలోని పర్లపల్లి గ్రామంలో జరిగిన గ్రామసభకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో హాజరై అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులకు అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నట్లు, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. జనవరి 26వ తేదీ నుండి ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ పథకం, రేషన్ కార్డుల పంపిణీకి సంబంధించి గత మూడు రోజులుగా గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లిస్టులో పేర్లు లేనివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రజాపాలన, కులగణన సర్వేలో భాగంగా సేకరించిన ఫిర్యాదులతో పాటు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సిబ్బంది ఇంటింటికి వెళ్లి అర్హులైన వారి వివరాలను సేకరించి ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఎంపిక చేయబడిన లబ్ధిదారుల వివరాలను గ్రామసభలలో ప్రజల సమక్షంలో చదివి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద కూడా అతికించడం జరుగుతుందని తెలిపారు. ఇంకా అర్హులైన వారు ఉండి జాబితాలో పేరు లేనివారు తిరిగి దరఖాస్తు చేసుకుంటే వారి దరఖాస్తులను కూడా పరిశీలించి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియ అని అర్హత ఉన్నప్పటికీ పథకంలో పేరు లేని వారు నిరాశ నిస్పృహలకు లోను కావద్దని ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ అమలులో భాగంగా అర్హులైన వారందరికీ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ సభలో మండల స్పెషల్ ఆఫీసర్ సునీత, తహసిల్దార్ జాలి సునీత, ఎంపీడీవో హుస్సేన్, ఆర్ ఐ. సురేందర్ రెడ్డి, చిట్యాల ఏఎంసి వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# వైశ్య వికాసం పత్రిక 2025 డైరీని ఆవిష్కరించిన మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్



**గంగాధర, జనవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా కరీంనగర్ లో ఈరోజు వైశ్య వికాసం పత్రిక 2025 డైరీని ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ,కరీంనగర్ కార్పొరేషన్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్,కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కన్నా కృష్ణ కోశాధికారి పడకంటి శ్రీనివాస్ మరియు ఆర్యవైశ్య సోదరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా కొనసాగుతున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం



**కరీంనగర్ జిల్లా ప్రతినిథి,జనవరి 24 (పీసీడబ్ల్యూ న్యూస్):** గన్నేరువరం మండంలం: టీడీపీ మండల కన్వీనర్ గుండా పార్వారం గౌడ్ ఆధ్వర్యంలో ముమ్మరంగా కొనసాగుతున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం. శుక్రవారం రోజున ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధికార ప్రతినిధి అండ్ ఆడ హాక్ కమిటీ పార్లమెంట్ సభ్యులైన దామెర సత్యం మరియు అడ్ హాక్ కమిటీ పార్లమెంట్ సభ్యులు మోరే ప్రభాకర్ ముఖ్య అతిధులు గా పాల్గొన్నారు, దామెర సత్యం మాట్లాడుతూ తెలంగాణలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం 2024 - 26 కు మన్యశ్రీ జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 26 -10 -24 రోజున వర్చువల్ గా ప్రారంభించడం జరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సుపరిపాలన అందించడంతో పాటు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఇప్పటికీ తెలంగాణ అంతట కనిపిస్తున్నాయి ,అభివృద్ధి ఫలాలు అందుకున్న ప్రజలు తెలుగుదేశం పార్టీని ఆదర్శిస్తున్నారు. అనేకమంది పార్టీ సభ్యత్వం పట్ల ఆకర్షితులవుతున్నారు. ప్రజల నుండి సభ్యత్వం పట్ల మంచి స్పందన వస్తుందని తెలిపారు.మోరే ప్రభాకర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివగంత మహానేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు రూ.2 కిలో బియ్యం అందించాలని అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారని తర్వాత ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముందు చూపుతో హైదరాబాద్ను ఎంతో అభివృద్ధి చేశారు అని తెలిపారు. అందుకే మళ్ళీ తెలంగాణ రాష్ట్రంలో సభ్యత్వాలు కార్యక్రమం జోరుగా జరుగుతుంది. ఇట్టి సభ్యత్వ నమోదు మానకొండూరు నియోజకవర్గం ను టాప్ ప్లేస్ లో వేసేందుకు నాయకులు కార్యకర్తలు శక్తి వాంచన లేకుండా కృషి చేయాల్సి అవసరం ఉంది. ఈ కార్యక్రమం అందరి సమన్వయంతో సమిష్టి కృషి తో సాధ్యమవుతుందని తెలిపారు. నమోదులో భాగస్వాములైన వారికి పార్టీలో మంచి భవిష్యత్తు ఉంటుందని అందరికీ పార్టీ అవకాశం కల్పిస్తుంది రానున్న స్థానిక సంస్థల ఎలక్షన్లలో పార్టీ పోటీ చేస్తుందని పోటీలో ఉత్సాహం చూపుతున్న వారికి అవకాశాలుంటాయి, సభ్యత్వ నమోదు తో వచ్చే ప్రయోజనాలు సభ్యత్వం వంద రూపాయలు మాత్రమే దుర్విశవశాత్తు సభ్యుడు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు రూపాయలు 5 లక్షల ప్రమాద బీమా వర్తింపజేస్తుంది తక్షణ సహాయ నిమిత్తం దహన సంస్కారాలకు రూపాయలు 10,000 పార్టీ చెల్లిస్తుంది. పార్టీ పరంగా ఇంకా అనేక సౌకర్యాలు పార్టీ కల్పిస్తుంది,తెలంగాణలో రాజకీయ పరిణామాలు ఎప్పటికప్పుడు మారుతున్నాయి అధికార ప్రతిపక్ష పార్టీలు ప్రజా సమస్యలను పక్కనపెట్టి రాజకీయ ఆశలతో దుమ్మెత్తి పోసుకుంటున్నాయి. తెలంగాణలో ప్రజల మార్పు కోసం తెలుగుదేశ పార్టీ వైపు చూస్తున్నారు. అందుకు అందరూ పార్టీ బలోపేతం పూర్వ వైభవం కోసం కృషి చేయాలి తెలంగాణలో తెలుగుదేశం పార్టీ తిరిగి అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరు సైనికుల్ల పనిచేయాల్సిన బాధ్యత ఉంది.ఈ కార్యక్రమంలో దసరాపు సాగర్, గన్నేరువరం మండల టీడీపీ నాయకులు, పెద్ద రాజయ్య గౌడ్,మల్లయ్య, వెంకటేష్, పోచయ్య, రాజు, సంపత్ తో పాటు టీడీపీ నాయకులు పాల్గొని,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రాజ్యాంగ వార్తమానానికి భవిష్యత్ మార్గదర్శి మోడీ

- భాజపా భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ మోరె రవీందర్ రెడ్డి



**మొగుళ్ళపల్లి, జనవరి 24(పీసీడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలో జరిగిన సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమంలో భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ మూరె రవీందర్ రెడ్డి పాల్గొని రాజ్యాంగ వర్తమానానికి భవిష్యత్తు మార్గదర్శి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి, ఆదేశాల మేరకు. రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిశిధర్ రెడ్డి పిలుపుమేరకు సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమం మండల అధ్యక్షులు మోరే వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అసెంబ్లీ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం 26 నవంబర్ 2015న తొలిసారి రాజ్యాంగా దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించింది.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గౌరవార్థం పంచతీర్థల అభివృద్ధిలో పటు పేదలు, అణగారిన వర్గాల,సంక్షేమం కోసం అనేక పథకాల ద్వారా అనేక కార్యక్రమాలు నిరంతరం జరుగుతున్నాయి.రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాజ్యాంగ వర్తమానానికి భవిష్యత్ కు మార్గదర్శి నేడు ప్రతి పౌరుడి ఏకైక లక్ష్యం అభివృద్ధి చెందిన భారత దేశాన్ని నిర్మిచడమే కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంవత్సరాలు అధికారంలో ఉంటూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి భారతరత్న అవార్డు అవార్డు ఇవ్వలేకపోవడం దురదృష్టకరం అని అటల్ బిహారీ వాజ్పేయి నేతృత్వంలో బిజెపి అధికారంలోకి వచ్చాక భారతరత్న అవార్డు ఇవ్వడం జరిగింది అని తెలియచేశారు. పార్లమెంటులో భారతీయ జనతా పార్టీ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో భారత రాజ్యాంగాన్ని వారికి అనుగుణంగా 75 సవరణలు చేయడం జరిగింది కానీ భారతీయ జనతా పార్టీ మాత్రం భారత రాజ్యాంగంలో భారతదేశ అభివృద్ధికై ఎనిమిది మాత్రమే సవరణలు చేయడం జరిగింది. అని అన్నారు కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుమ్మరి లచ్చుమ్మ సారయ్య, దళిత మోర్చా రాష్ట్ర నాయకులు బండారి రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి బండారి శ్రీనివాస్, అరకంతపు కృష్ణారెడ్డి, ఓబిసి మోర్చా మండలాధ్యక్షులు వంగ రవి, రాస బిక్షపతి, మొగుళ్లపల్లి బాత్ అధ్యక్షులు బండారి తిరుపతి, బోయిని కుమారస్వామి, పొడిసెటి రవి, సామల తిరుపతిరెడ్డి, చిలకమర్రి రాజేంద్రప్రసాద్, పాల్గొన్నారు.

# పురుగుల మందు త్రాగి ఒక వ్యక్తి మృతి

**ఖానాపూరం, జనవరి 24, (పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపూర్ గ్రామానికి చెద్దిన మృతుడు మొహమ్మద్ గౌస్ పాషా తండ్రి మదర్ షా తన కుటుంబ ఆర్థిక పరిస్థితులు సరిగా లెనందున అవసరాల నిమిత్తం తెచ్చిన అప్పులు ఎక్కువ అయినాయి అనే బాధతో తనలో తానే కుమిలి పోయి తేదీ 23.01 తేదీనా అందదా 12.30 గంటలకు ఇంట్లో ఎవరు ఎవరికీ చెప్పకుండా వెళ్లి ఎదో గుర్తు తెలియని పురుగుల మందు త్రాగి అప్పారాజుపల్లి, అడ్డరోడ్డు, గూడూరు మండలం వద్ద పడి ఉండగా అక్కడే వున్నా కొత్త మంది గూడూరు ఆసుపత్రి కి అంబులెన్సు లొ తరలించగా డ్యూటీ డాక్టర్ ప్రధమ చికిత్స చేసి మెరుగైన చికిత్స నిమిత్తం నర్సంపేటలోని ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకెళ్లగా డ్యూటీ డాక్టర్ పరీక్షించి కండిషన్ సరిగా లేనందున మెరుగైన చికిత్స కోసం వరంగల్ లోని ఎంజియం ఆసుపత్రి కి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ అనగా తేదీ.24.01 తేది నా ఉదయం 10.30 గంటలకు చనిపోయినాడు అని డ్యూటీ డాక్టర్ ధ్రువీకరించినడు. కావున ఇట్టి మరణం పై ఎవరిపై అనుమానం లేదని మృతుని కొడుకు పోలీస్ వారికీ పిర్యాదు ఇవ్వగ పోలీస్ వారు మృతుని శవంనకు పంచనామా జరిపి బందువులకు అప్పగించానైనది. స్థానిక ఎస్ఐ రఘుపతి ఒక ప్రకటనలో తెలిపారు.

# మండల సాధన సమితి అధ్యక్షున్ని సన్మానించిన మంత్రులు



**ములుగు, జనవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** మల్లంపల్లి నూతన మండల కార్యాలయాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ, గౌరవ పంచాయతీరాజ్ శాఖ మాత్యులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క, గౌరవ దేవాదాయ , అటవీ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ గారు కార్యక్రమంలో భాగంగా, మండల కార్యక్రమంలో భాగంగా మల్లంపల్లి మండలం సాధన సమితి అధ్యక్షుడు గోల్కొండ రాజును అభినందిస్తూ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది సంవత్సరాలుగా మల్లంపల్లిని మండలం చేయాలని , మండల సాధన సమితి పేరుతో జేఏసీ ని ఏర్పాటుచేసి ఎన్నో పోరాటాలు చేసిన యువకులు ఇదే స్ఫూర్తితో మునుముందు అభివృద్ధి కార్యక్రమంలో భాగం కావాలని సూచించారు.

# సీసీ రోడ్లు, పలు శంకుస్థాపనలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం







**గంగాధర, జనవరి 24(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం మల్యాల మండలం గొల్లపల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి అంగన్వాడీ పిల్లలకు దుస్తులను పంపిణి చేసిన చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్. మేడిపల్లి సత్యం.మల్యాల మండలం తాటిపెల్లి గ్రామంలో టీ.ఎస్.ఆర్.ఇ.ఐ.ఎస్, స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణంకి శకుస్థాపన చేసిన చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్. మేడిపల్లి సత్యం మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు మైలారం శ్రీ మల్లికార్జున స్వామి జాతర ప్రారంభం..

- ఆలయ ఆవరణంలో అన్ని ఏర్పాట్లు పూర్తి
- ఆలయ కమిటీ చైర్మన్ వరాల పర్ష రాములు

**కరీంనగర్ జిల్లా ప్రతినిథి, జనవరి 24(పీసీడబ్ల్యూ న్యూస్):** గన్నేరువరం మండలంలోని మైలారం శ్రీ మల్లికార్జున స్వామి జాతర నేడు ప్రారంభం కానుంది. తేదీ 25 శనివారం రోజు ఐదు గంటలకు పల్లకి సేవ మరియు ఒగ్గు కళాకారులచే ఊరేగింపు ఉంటుందని, 26 ఆదివారం ఉదయం ఏడు గంటల 45 నిమిషములకు మల్లన్న పెద్ద పట్నాలు, స్వామివారి కళ్యాణం, అభిషేకం జరుగుతుందని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ వరాల పర్ష రాములు తెలిపారు. శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో అన్ని సౌకర్యాలు పూర్తి చేసినట్లు తెలిపారు.



# మెరుగైన సేవల సౌలభ్యం కోసమే మండలాల ఏర్పాటు

- 10 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం నెరవేశాం
- సమిష్టి పోరాటంతోనే సమస్యల పరిష్కారం
- సమ్మక్క సారక్క లాగా పనిచేస్తూ జిల్లా అభివృద్ధి కోసం కృషి చేస్తాం
- మంత్రులు కొండ సురేఖ, సీతక్క







**ములుగు, జనవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా అభివృద్ధి కోసం సమ్మక్క సారలమ్మలా పనిచేస్తామని, మల్లంపల్లి గ్రామ ప్రజల సుదీర్ఘ 10 సంవత్సరాల పోరాట ఫలితంగానే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మల్లంపల్లి మండలాన్ని ఏర్పాటు చేశారని పర్యావరణ, అటవీ, దేవాదాయ ధర్మాదాయ శాఖ కొండా సురేఖ, పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మల్లంపల్లి మండలం గా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో శుక్రవారం, ఎంపీ బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర్ టీ.ఎస్, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, డి సి సి బి చైర్మన్ మార్నేని రవీందర్, అదనపు కలెక్టర్ మహేందర్ జి, ఆర్డిఓ వెంకటేష్ లతో కలిసి నూతనంగా ఏర్పాటు చేసిన మల్లంపల్లి మండలంలో తహసిల్దార్ కార్యాలయాన్ని మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ పోరాటాలతోని సమస్యలు పరిష్కారం అవుతాయని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సైతం సుదీర్ఘ పోరాటం అనంతరం తెలంగాణ ప్రజల కల సోనియాగాంధీ నెరవేర్చారని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి కోసం మంత్రి సీతక్క తాను సమ్మక్క సారలమ్మ లాగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజలు అమాయకులు కారని గతం ప్రభుత్వంలో నాయకులు మోసపురమైన వాగ్దానం ఇవ్వడంతోనే రాష్ట్ర ప్రజలు మా ప్రభుత్వం ఏర్పాటుకు పట్టం కట్టారని అన్నారు. రానున్న రోజులలో ములుగు జిల్లా అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ 10 సంవత్సరాల మల్లంపల్లి ప్రజల సుదీర్ఘ పోరాటన్ని గుర్తించి ముఖ్యమంత్రి మండలం ఏర్పాటు చేశారని, శాసనసభ ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి పాదయాత్ర చేస్తున్న సమయంలో ఇచ్చిన హామి అని అన్నారు. మల్లంపల్లి గ్రామాల ప్రజల సమిష్టి పోరాట ఫలితంగానే మండల ఏర్పాటు జరిగిందని, రానున్న రోజులలో మల్లంపల్లి మండలంలో శాశ్వత ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీలను ఎన్నటికీ మర్చిపోలేదని ఇచ్చిన హామీలను అమలు చేస్తామని అన్నారు. నూతన మండల పరిధిలోని ఉమర్ ఖాన్ భూములకు సంబంధించిన విషయంలో జిల్లా కలెక్టర్ తో చర్చించి అర్హులైన పేదలకు భూమి పట్టాలను చేస్తామని అన్నారు. మండలం లోని అన్ని గ్రామాలలో పలు రకాల పంటలు పండిస్తున్న రైతులకు రెండు పంటలు పండించే విధంగా సాగునీరు అందజేస్తామని, మండలంలో మార్కెట్ యాడ్ కోసం ఎంపీ ఫండ్ నుండి 50 లక్షలు కేటాయించాలని మంత్రి సీతక్క ఎంపి బలరాం నాయక్ ను కోరారు. గ్రామాలలో నిజమైన లబ్ధిదారులను గుర్తించడానికి గ్రామసభలను ఏర్పాటు చేశామని, కొందరు కావాలనే అలజడి సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం రైతు సాగు చేసుకునే భూములకు కాకుండా పలు రకాల భూములకు రైతుబంధు అందజేశారని, అలాంటి పరిస్థితి తిరిగి రాకుండా నిజమైన రైతులను గుర్తించి ప్రభుత్వ పథకాలను అందజేయడంతో పాటు రైతుభరోసా ఇస్తామని అన్నారు. గత ప్రభుత్వం మహిళలు అభయహస్తం కింద పొదుపు చేసుకోగా పావుల వడ్డీకే రుణాలు ఇస్తామని చెప్పి మహిళల రుణాలను పలు పథకాలకు వాడకం అట్టి డబ్బులు నేటి ప్రభుత్వం చెల్లిస్తున్నదని, మాట ఇస్తే తప్పకుండా మరో రెండు పథకాలను అమలు చేస్తామని అన్నారు. రాష్ట్రంలో ములుగు జిల్లా పర్యాటక ప్రాంతంగా ఎంతగానో అభివృద్ధి చెందుతున్నదని, మల్లంపల్లి మండలాన్ని జేడి మండలం గా నామకరణం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ బానోతు రవి చందర్, ఎమ్మార్వో విజయభాస్కర్, పిఏసిస్ చైర్మెన్ బొక్క సత్తిరెడ్డి, మల్లంపల్లి జాక్ చైర్మెన్ గోల్కొండ రాజు, రవిబాబు శ్యాం రావు రాజిరెడ్డి గోల్కొండ రవి తదితరులు పాల్గొన్నారు.

---

## చిందు కుల సంఘం డివిజన్ అధ్యక్షుల ఎన్నిక: గడ్డం వేణు



**ఖానాపురం, జనవరి 24,(పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపూరం మండలం అశోక్ నగర్ కు చెందిన గడ్డం వేణు నర్సంపేట డివిజన్ కుల సంఘం అధ్యక్షులు గా, రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డం తిరుపతి, కుల పెద్దమనిషి గడ్డం మహేష్, గడ్డం సారయ్య, గడ్డం సారంగపని మరియు కుల సభ్యులు 500 మంది ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. ఈ సందర్బంగా నూతనంగా ఎన్నికైన గడ్డం వేణు మాట్లాడుతూ నాకు కుల సంఘం డివిజన్ అధ్యక్షులు గా బాధ్యతలు అప్పజెప్పినందుకు ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటాను నా వంతు కుల సంఘం అభివృద్ధికి కుల సంఘ సభ్యులలో ఆపద సాపదకు అందరికీ అందుబాటులో ఉంటూ మన కుల సంఘాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని నాకు ఈ అవకాశం కల్పించిన కుల సంఘం సభ్యులందరికీ రాష్ట్ర నాయకులకు కుల పెద్దలకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ కార్యక్రమంలో గౌరవ పెద్దలు గడ్డం సాయిల్, మరియు నర్సంపేట డివిజన్ ఉపాధ్యక్షులు యాకాబ్రం, కోశాధికారి ప్రజాపతి, కుల సంఘంలో ప్రతి ఒక్క సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## భరతమాత విగ్రహం ఏర్పాటు చేయాలి



**జగిత్యాల, జనవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల పట్టణంలోని మున్సిపల్ చైర్ పర్సన్ స్వగృహంలో భరత్ సురక్ష సమితి నాయకులు శుక్రవారం కలిశారు. పట్టణంలో భరతమాత, విగ్రహం ఏర్పాటు చేయాలని వినతిపత్రం సమర్పించారు. మాజీ కౌన్సిలర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు, పుప్పాల సత్యనారాయన, అక్కినపెల్లీ కాశీనాదం, సింగం గంగాధర్, నరేందుల శ్రీనివాస్,, వెంకట్ రెడ్డి, బండారి మల్లికార్జున్, గదాసు భూమయ్య, రామచంద్రం, విక్రమ్ రెడ్డి, బొండుకురి శ్రీనివాస్ పాల్గొన్నారు

## అర్హులకు రేషన్ కార్డుల మంజూరుకు కృషి చేస్తా



**జగిత్యాల, జనవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు కృషి చేస్తా అని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం జగిత్యాల పట్టణంలోని 47 వ వార్డు లో 30 లక్షలతో, 48వ వార్డులో 40 లక్షలతో అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, కౌన్సిలర్ చాంద్ పాషా పాల్గొన్నారు.

## గ్రామ సభలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్

**కోరుట్ల,జనవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** మెట్ పల్లి పట్టణం లో శుక్రవారం తొమ్మిదో వార్డు లో నిర్వహించిన గ్రామసభలో ప్రభుత్వం చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు మెట్ పల్లి వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ మరియు మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షు లు ఖుతుబ్ పాషా మున్సిపల్ అధి కారులు నాయకులు కాలనీవాసు లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



---

## మైనార్టీ గురుకులం.. విద్యార్థులకు వరం

- ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం...





**కరీంనగర్ టౌన్, జనవరి 24(పిసిడబ్ల్యూ న్యూస్):** నైపుణ్యంతో కూడిన విద్యతో పాటు నాణ్యమైన భోజనంతో పాటు, వసతుల కారణంగా గురుకులాల్లో ప్రవేశాలకు పోటీ నెలకొంది. సాధారణంగా ప్రవేశ పరీక్ష ఆధారంగా సీట్లు నిర్వహిస్తారు. కాగా మైనార్టీ గురుకులాల్లో పరీక్ష నిర్వహించకుండానే నేరుగా ప్రవేశాలు కల్పించనున్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి మైనార్టీ గురుకుల పాఠశాల, ఇంటర్ కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఐదో తరగతిలో నూతన ప్రవేశాలతో పాటు 6,7, 8 తరగతుల్లో మిగిలిన సీట్లు భర్తీకి దరఖాస్తు చేసుకోవచ్చు. జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసి, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసితో పాటు పలు వృత్తివిద్యా కోర్సుల్లో సీట్లు భర్తీ చేయనున్నారు. ఎలాంటి రుసుములు లేకుండా ఆన్లైన్ లో (tmreistelangana.cgg.gov.in) ఆఫ్ లైన్లో ఆయా పాఠశాలలు లేదా కళాశాలల ప్రిన్సిపాళ్ల వద్ద ఫిబ్రవరి 15వ తేదీ వరకు దరఖాస్తు సమర్పించవచ్చు. **రిజర్వేషన్ల వారీగా సీట్ల కేటాయింపు** ఉమ్మడి జిల్లాలో మొత్తం 24 మైనార్టీ గురుకుల పాఠశాలలు, కళా శాలలు ఉన్నాయి. ఐదో తరగతిలో మైనార్టీ విద్యార్థులకు 10, ఎస్టీలకు 3, ఓసీలకు చొప్పున, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో మైనార్టీలకు 30, బీసీలకు ఎస్సీలకు 2, ఎస్టీలకు 2 ఓసీలకు ఒక సీటు చొప్పున కేటాయిస్తారు. ఇంటర్లో ఎంపీసి, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ, వొకేషనల్ కోర్సుల్లో ప్రథము సంవత్సరంలో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. **ఎంపిక విధానం...**ఐదో తరగతితో పాటు ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 75 శాతం సీట్లు మైనార్టీలకు, 25శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ కేటగిరీలకు కేటాయిస్తారు. మైనార్టీకోటాలో మొదట దరఖాస్తు చేసిన వారికి మొదటి ప్రాధాన్యతా క్రమంలో, మిగిలిన కేటగిరిలకు డ్రా పద్ధతిలో విద్యార్థులను ఎంపిక చేస్తారు. 6,7,8 తరగతుల్లో ఖాళీ సీట్లను మైనార్టీ విద్యార్థులతో మాత్రమే భర్తీ చేస్తారు. **సద్వినియోగం చేసుకోవాలి...** ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను 60 విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి. మైనార్టీలతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను ప్రోత్సహించేందుకు అవకాశం కల్పిస్తోంది. ఇక్కడ మెరుగైన బోధనతో పాటు అన్ని రకాల వసతులు అందుబాటులో ఉన్నాయి. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుంది. పలు అంశాల్లో విద్యార్థులు పట్టు సాదించేందుకు ప్రత్యేక తరగతులు ఉంటాయి. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఇది వరం. మైనార్ట్ గురుకుల పాఠశాల, కళాశాలల ప్రాంతీయ సమన్వయ అధికారి కె.సురేష్ అన్నారు.

## 50 అడుగుల లోతులో జారి పడ్డ రైతు



**జగిత్యాల, జనవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ వద్ద ఎస్ఆర్ఎస్పి కెనాల్ లో శుక్రవారం అంజయ్య అనే రైతు పడిపోయాడు. విద్యుత్ మోటార్ ను రిపేరు చేస్తుండగా ప్రమాదవశాత్తు 50 అడుగుల లోతులో పడిపోయాడు. సమాచారం అందుకున్న అగ్నిమాపక రెస్క్యూ టీము ఆధ్వర్యంలో అతి కష్టం మీద బయటకు తీశారు. తీవ్ర గాయాలైన రైతు అంజయ్యను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## రాష్ట్రస్థాయిలో అవార్డు వచ్చిన ఘనత వర్ధన్నపేట పురపాలక సంఘం





**హనుమకొండ, జనవరి 24 (పిసీడబ్ల్యూ న్యూస్):** వర్ధన్నపేట పురపాలక సంఘం కు మొట్ట మొదటి పాలకవర్గంగా ఒక ప్రత్యేకతతో రాష్ట్రస్థాయిలో అవార్డు తెచ్చుకున్న గుర్తింపు సైతం వర్ధన్నపేట పాలకవర్గానికే దక్కుతుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట పురపాలక సంఘ వార్డు మెంబర్లుగా పదవికాలం విజయవంతంగా పూర్తి చేసుకోగా శుక్రవారం వర్ధన్నపేట టౌన్ పురపాలక సంఘ కార్యాలయం నందు నిర్వహించిన పాలకవర్గ వీడ్కోలు సమావేశం లో ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు టిక్యాబ్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు పాల్గొన్నారు. తొలుత ఎమ్మెల్యే నాగరాజుకి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లందరికీ శాలువాతో సత్కరించి షీల్డ్ ప్రధానం చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. వర్ధన్నపేట గ్రామ పంచాయతీగా ఉన్నప్పుడు చేసిన రోడ్డు వెడల్పు మధ్యంతరంగా నిలిచిపోవడంతో, మున్సిపాలిటీగా ఆవిర్భవించడంతోనే మొదటి ప్రయత్నంలోనే,సాహసోపేతమైన రోడ్డు వెడల్పు కార్యక్రమం మొదలు కొని పురపాలక సంఘం నూతన భవనం నిర్మాణం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ , దోబీ ఘాట్, తదితర అభివృద్ధి పనుల కోసం పాలకవర్గం గత ఐదు సంవత్సరాలు ఎనలేని సేవ చేశారు, వారి వీడ్కోలు సమావేశంలో పాల్గొనడం ఒక్కింత బాధాకరంగా ఉన్న ప్రజాస్వామ్యంలో ఐదు సంవత్సరములకు ఒకసారి రాజకీయ పదవి విరమణ పొందడం సర్వసాధారణమే, కానీ అన్ని పురపాలక సంఘంలో కంటే గొప్పగా వర్ధన్నపేట పురపాలక ఎనలేని అభివృద్ధి పనులు చేసిందని పాలకవర్గానికి ప్రత్యేకంగా కృతజ్ఞత అభివందనాలు తెలియజేశారు.. రానున్న రోజుల్లో కూడా కొత్త పాలకవర్గం ఏర్పడే వరకు పాతవాళ్ల యొక్క సలహాల సూచనలపై వర్ధన్నపేట పురపాలక సంఘం ను అభివృద్ధిలో ముందుకు తీసుకుపోవడానికి వారి యొక్క సహాయ సహకారాలు కూడా తీసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు తెలియజేశారు. నా సొంత నిధులతో అకేరు వాగు తాత్కాలికంగా రైతులకు కోసం మరమత్తులు చేయించాను అన్నారు. వర్ధన్నపేట పురపాలక సంఘానికి అమృత్ పథకం క్రింద 34కోట్లు, తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నుంచి రూ. 4 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయించి పనులు జరుగుతున్నాయన్నారు. పురపాలక సంఘం చైర్మన్ అంగోతు అరుణ, వైస్ చైర్మన్ కొమండ్ల ఎల్లెందర్ రెడ్డి, కౌన్సిలర్స్, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు ఎమ్మార్వో, ఎంపీడీవో మున్సిపల్ కమిషనర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# చలి వాగును సందర్శించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

- గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు సుఖ సంతోషాలతో ఉన్నారు..
- చిట్యాల మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్



**చిట్యాల, జనవరి 24.(పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలం, నవాబుపేట గుండా ప్రవహిస్తున్న చలివాగును మరియు చెక్ డ్యామ్ ను సందర్శించిన చిట్యాల మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు...ఈ సందర్భంగా మండల మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ సహకారం తో మాజీ ఏమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి రైతుల సంక్షేమం కొరకు చెక్ డ్యామ్ మంజూర్ చేయించి నిర్మించడం జరిగిందని. అన్నారుఅబ్బద్ధాల వాగ్దానలతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిన తరువాత మరీ రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు మడికొండ రవీందర్ రావు పెరుమాండ్ల రవీందర్ గౌడ్ పిట్ట సురేష్ ఆరెపల్లి సమ్మయ్య గ్రామ శాఖ అధ్యక్షులు సాధ రాజు పప్పు శ్రీనివాస్ వలబోజు నరేష్ ఇసం పల్లి రాములు పర్లపల్లి సాంబయ్య పర్లపల్లీ తిరుపతి భద్రయ్య, శివ కలుకోట కార్తీక్ సంపంగి రాజ్ కుమార్ ముసపురి రవీందర్ చేరిపల్లి అశోక్ సంపంగి శ్రీను మిర్యాల రమణ కుమార్ చెరిపల్లి దేవేందర్ మొలుగురి వంశి ఓర్సు శ్రీకాంత్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధిలో ఆదర్శం బోడుప్పల్ 15వ డివిజన్

- సుమారు 4 కోట్ల పైగా నిధులతో అభివృద్ధి పనులు
- కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ పాండు గౌడ్

**మేడ్చల్ మల్కాజ్గిరి,జనవరి 24.(పిసిడబ్ల్యూ న్యూస్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ కొత్తదుర్గమ్మ పాండు గౌడ్ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మేయర్ తోటకూర అజయ్ యాదవ్,డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్,బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి తదితరులు పాల్గొని శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ పాండు గౌడ్ మాట్లాడుతూ 15వ డివిజన్ ప్రజల ఆకాంక్షల మేరకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నామని, ఎలాంటి సౌకర్యాలు లేని 15 డివిజన్ నేడు అంచలంచలుగా అభివృద్ధి చెందుతూ నేడు ఆదర్శవంతంగా మారిందని, అన్నారు. కొత్త కిషోర్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాబోయే నాలుగున్నర ఏళ్లలో 15వ డివిజన్ ను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని, చెప్పారు. భవిష్యత్తులో డివిజన్ ప్రజల ఆశీస్సులు ఎప్పటికీ తమపై ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు వివిధ డివిజన్ల అధ్యక్ష కార్యదర్శులు కాంగ్రెస్ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో మీడియా పాత్ర కీలకం

- పొలిటికల్ పవర్ దిన పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణలో మేడిపల్లి సిఐ గోవింద్ రెడ్డి

**మేడ్చల్ మల్కాజ్గిరి,జనవరి 24.(పిసిడబ్ల్యూ న్యూస్):** సమాజంలో మంచి జరగాలన్న,శాంతి భద్రతలు పరిరక్షించడంలో మీడియా పాత్ర కీలకంగా ఉంటుందని మేడిపల్లి సీఐ గోవిందరెడ్డి అన్నారు. పొలిటికల్ పవర్ దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోవింద్ రెడ్డి మాట్లాడుతూ మంచి కథనాలకు పేరుగాంచిందని, పత్రికా రంగంలో ప్రజలకు ఒక దిక్సూచిలా,మీడియా రంగంలో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకుంది. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను, విద్రోహ శక్తులను వెలికి తీసి ప్రజాస్వామ్యాన్ని కాపాడడంలో మీడియా చేసే కృషి వెల కట్టలేనిది అన్నారు. మారుమూల గ్రామాల్లో జరిగిన వార్తలను,సంఘటనలను ప్రపంచానికి తెలియజేసే టీవీ చానల్స్,న్యూస్ పేపర్లు ప్రజల గుండెల్లో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ప్రజాదరణ పొందుతూ వార్తల సేకరణలో ముందుంటున్న పొలిటికల్ పవర్ దినపత్రిక ప్రతినిధి ఉపేందర్ ను ఆయన అభినందిం చారు. మేడిపల్లి మీడియా ప్రతినిధులు నరేందర్, సురేష్ చౌదరి, శ్రీనివాస్,వెంకన్న, చంద్రశేఖర్, కిరణ్,ఎం.ఎస్ జార్జ్, శ్రీను, నందీష్, వెంకట్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే చేరండి

- ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వేంకయ్య

**కోరుట్ల,జనవరి 24.(పిసిడబ్ల్యూ న్యూస్):** మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే పేద మధ్య త రగతి విద్యార్థులు చేరాలని అప్పు డే వారికి న్యాయం జరుగుతుందని మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య వి ద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.జగిత్యా ల జిల్లా మల్లాపూర్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం రోజున అడ్మిషన్ల కోసం మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది ప్రచార కార్యక్రమాన్ని ని ర్వహించారు.ఈ సందర్భంగా జరిగి న కార్యక్రమంలో ఆయన మాట్లా డుతూ కళాశాలలో గ్రంథాల యం జాతీయ సేవా పథకం అన్ని సబ్జెక్టు లను బోధించే ఉపన్యాసకులు వం టి అన్ని సౌకర్యాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవా లని విద్యార్థులకు సూచించారు. జిజ్ఞాస వ్యాస రచన క్రీడలు ఉన్నత విద్య తదితర రంగాల్లో విద్యార్థు లు కళాశాలకు మంచి పేరు తీసు కువచ్చారని అన్నారు. విద్యార్థు లను అన్ని రంగాలలో అభివృద్ధి చేయటానికి కళాశాల సిబ్బంది శా య శక్తులా కృషి చేస్తామని ప్రిన్సి పాల్ డాక్టర్ కే. వేంకయ్య స్పష్టంగా ప్రకటించారు.ఈ కార్యక్రమంలో క ళాశాల వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవ న్న ఉపన్యాసకులు బిల్ల రాజేందర్ మనోజ్ కుమార్ గట్టయ్య అంజ య్య శ్రీకాంత్ సత్తయ్య తదితరులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిం చారు.ఈ అవగాహన కార్యక్రమం లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారా యణ సంతోష్ రాజేష్ పాల్గొన్నారు.



# నూతన ప్రెస్ క్లబ్ ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**టేకుమట్ల,జనవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన నూతన ప్రెస్ క్లబ్ ప్రారంభానికి శ్రీ గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై నూతన ప్రెస్ క్లబ్ ను ప్రారంభించారు అనంతరం మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రతి సమస్యను ప్రజలకు చేరవేస్తూ పత్రిక,ఎలక్ట్రానిక్ రంగంలో అతివేగంగా దూసుకెళ్తున్న పత్రిక మిత్రులను అభినందిస్తూ మండలంలోని పత్రిక మిత్రులందరు కలిసికట్టుగా ఉండి ప్రతి సమస్య ఆసక్తి చూపుతూ ప్రజలకు చేరవేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో టేకుమట్ల మండల ఎస్సై సుధాకర్ మరియు టేకుమట్ల మండల కాంగ్రెస్ నాయకులు జిల్లా నాయకులు టిఆర్ఎస్ మండల నాయకులు బిజెపి నాయకులు మరియు ఎమ్మార్పీఎస్ మరియు బిఎస్పి నాయకులు మరియు ఎంఎస్పి నాయకులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని నూతన ప్రెస్ క్లబ్ ప్రారంభాన్ని విజయవంతం చేశారు

# నూతన ప్రెస్ క్లబ్ మండల కమిటీకి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి



**టేకుమట్ల,జనవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ ప్రారంబానికి బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి హాజరై కమిటీ సభ్యులను సన్మానించారు.ఈ కార్యక్రమం లో కీర్తిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రతి సమస్యను ప్రజలకు చేరవేస్తూ ఉండాలన్నారు.అనంతరం చందుపట్ల కీర్తి రెడ్డిని ప్రెస్ క్లబ్ కమిటీ శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడునూతల నీశిధర్ రెడ్డి, కూర సురేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు గౌడ్, రాజేందర్, తదితరులు పాలుగోన్నారు.

# సంక్షేమ పథకాల అమలు పట్ల ప్రజలు సంయవనం పాటించాలి

- గత పదేండ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వని బిఆర్ఎస్ ప్రభుత్వం
- కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సహకారంతో సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తాం
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్



**బచ్చన్నపేట,జనవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈనెల 26 న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల అమలులో ప్రజలు సంయవనం పాటించాలని కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్, అన్నారు.శుక్రవారం మండలంలోని గ్రామాల్లో ప్రజా పాలన గ్రామసభలకు హాజరయ్యారు.అనతరం ఆయన మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ సభల్లో అధికారులు ప్రదర్శించే జాబితాలో పేర్లు లేని వారు తిరిగి దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు.గత పదేళ్లుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు, ఒక్క ఇల్లు ఇవ్వకపోవడంతోనే నేడు ప్రజల నుండి దరఖాస్తులు వెల్లువల వస్తున్నాయని చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మాటల గారడితో ప్రజలను మోసం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన ప్రతి మాటను నిజం చేసేందుకు పని చేస్తుందన్నారు. జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, సహకారంతో మండలంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

**కోరుట్ల,జనవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్ర తిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరో సా ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు మరియు కొత్త రేషన్ కార్డు లు జారీ చేయుట వంటి కార్యక్ర మాలకు సంభందించి పట్టణంలోని అన్ని వార్డ్ లలో వార్డ్ సభలు నిర్వ హించ వలసినదిగా తెలంగాణ రా ష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చే సినారు.అట్టి ఆదేశాల క్రమముగా మెట్ పల్లి పట్టణంలోని 3, 6, 9, 12, 21వ మరియు 24 వ వార్డ్ లలో రైతు భరోసా ఆత్మీయ భరో సా ఇందిరమ్మ ఇండ్లు కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల పరిశీలన వం టి పథకాలకు సంభందించి లబ్ధి దారుల ఎంపిక కొరకు ప్రభుత్వం నుండి వచ్చిన దరఖాస్తుల జాబితా నుండి అర్హులైన వారిని గుర్తించి క్షే త్ర స్థాయిలో పరిశీలన జరిపి ఆ యా వార్డ్ లో ఇందిరమ్మ ఇండ్లకు మరియు కొత్త రేషన్ కార్డుల జారీ కొరకు ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాను 3, 6, 9, 12, 21వ మరియు 24 వ వార్డ్ లలో "వార్డ్ సభ" లను ఏర్పాటు చేయడం జరి గినది.ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజ య్ మరియు నియోజకవర్గ కాం గ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీ జువ్వాడి న ర్సింగా రావు పలు వార్డులలో పర్య టించి వార్డ్ సభలలో పాల్గొన్నారు. అలాగే ఇట్టి వార్డ్ సభలలో నూతన ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి మరియు కొత్త రేషన్ కార్డులకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించడం జరిగినది.ఈ"వార్డ్ సభ" మున్సిపల్ కమిషనర్ శ్రీ టి.మోహన్ స్పెషల్ ఆఫీసర్ డి ఐ ఈ ఓ బి. నారాయణ సంభదిత వార్డ్ కౌన్సి లర్లు క్లస్టర్ ఆఫీసర్లు వార్డ్ ఆఫీసర్స్ పుర ప్రము ఖులు సంబంధిత వార్డ్ ప్రజలు మరియు దరఖాస్తు దారులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ప్రిన్సిపాల్



**టేకుమట్ల,జనవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలంలోని దుబ్యాల గ్రామానికి చెందిన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు, బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ఈసీ మెంబర్ సంగి రవి తండ్రి సంగి రత్నం ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న జిల్లా సమన్వయ అధికారి,టీ.జీ.డబ్ల్యూ ఆర్.ఎస్ చిట్యాల ప్రిన్సిపల్ గోల్కొండ బిక్షపతి మృతుడి ఇంటికి వెళ్లి మృతికి గల కారణాలు తెలుసుకొని పరామర్శించారు. అనంతరం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ,ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో టిజిడబ్ల్యూ ఆర్ఎస్ ఉపాధ్యాయులు పి. సంజీవయ్య, ఏ.అమర్, పేరెంట్స్ కమిటీ మెంబర్ కన్నూరి రమేష్, దేవేందర్, ఎలక్ట్రిషన్ ఆర్. సంజీవ్‌లు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర హెూంశాఖ మాజీ మంత్రి మహేమూద్ అలీని కలిసిన బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు



**కరీంనగర్ టౌన్, జనవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర హెూం శాఖ మాజీ మంత్రి మహేమూద్. అలీ కోరుట్లలో జరిగే ఒక కార్యక్రమానికి వెళ్లే సందర్భంగా, కరీంనగర్ లోని ఎన్టీఆర్ బొమ్మ వద్ద బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించడం జరిగింది, ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ పార్టి మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

# రాజకీయ లబ్ధి కోసమే బీజేపీ నేతల డ్రామా

- పిర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్



**మేడ్చల్ మల్కాజ్గిరి,జనవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇంటి పన్నులు తగ్గించాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా హాస్యాస్పదంగా ఉందని అమర్ సింగ్ అన్నారు.మేయర్ అయ్యాక అసలు ఇంటి పన్నులే పెంచలేదుఅని.గతంలో బీఆర్ఎస్ హయాంలో ఇంటి పన్నులు పెంచారనిఅప్పుడు కూడా పన్నుల పెంపు నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించామని మేయర్ అమర్ సింగ్, కార్పొరేటర్లు అన్నారు. మేయర్ కాగానే మొదటి కౌన్సిల్ సమావేశంలోనే ఇంటి పన్నులు తగ్గించాలని తీర్మానం చేశామన్నారు.పన్నులు తగ్గించే ప్రక్రియ కూడా ప్రారంభం అయింది అన్నారు.అయినా కూడా రాజకీయ డ్రామాలు మొదలు పెట్టారన్నారు.త్వరలో ఇంటి పన్నులు తగ్గుతాయని తెలిసి క్రెడిట్ కొట్టేసే ప్రయత్నంలో బిజెపి నేతలు ఉన్నారని తెలిపారు.కార్పొరేటర్ నవీన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పప్పుల అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శభాష్ జిజిహెచ్ వైద్యులు..!

- అత్యవసర పరిస్థితుల్లో యువతికి ఆపరేషన్ ప్రాణబిక్ష పెట్టిన జి జి హెచ్ వైద్యులు..!

**గోదావరిఖని,జనవరి 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా వెల్గటూరు మండలానికి చెందిన రజిత (19)అనే అవివాహిక యువతి తీవ్రమైన కడుపు నొప్పితో గురువారం రాత్రి గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చేరింది. యువతికి వైద్యులు అత్యవసర పరీక్షలు నిర్వహించి అండాశయ సిస్టెక్ట మీని చేసారు. అత్యవసర లాపరోస్కోపిక్ చేసి యువతిని కాపా డారని కుటుంబసభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. గోదావరి ఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి గైనకాలజీ విభాగంలో లాపరో స్కోపిక్ ప్రక్రియలో మొదటి కేసు విజయవంతంగా నిర్వహించిన డాక్టర్ అరుణ, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ అనిల్, డాక్టర్ మౌనిక ల వైద్యబృందాన్ని ఆసుపత్రి సూపరిండెంట్, సిమ్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ హిమబిందు సింగ్, పలువురు అభినందించారు.

# బంపరాఫర్.. రూపాయి ఖర్చు లేకుండా ఫ్రీగా థియేటర్‌లో అక్షయ్ కుమార్ సినిమా

బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ నటించిన తాజా చిత్రం స్కై ఫోర్స్' ఈ సినిమాతో వీర్ పహరియా బాలీవుడ్‌లో ఎంట్రీ ఇస్తుండగా.. సందీప్ కెవ్లానీ, అభిషేక్ కపూర్ సంయుక్తంగా దర్శకత్వం వహించారు. ఈ సినిమాను రిపబ్లిక్ డే కానుకగా జనవరి 24న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు మేకర్స్. భారత దేశ మొదటి వైమానిక దాడి ఆధారంగా ఈ సినిమా రూపొందగా.. ఇందులో సారా అలీ ఖాన్, నిమ్రత్ కౌర్ కీలక పాత్రలు పోషించారు. జియో స్టూడియోస్, మడాక్ ఫిల్మ్స్




బ్యానర్‌లపై దినేశ్ విజన్ ఈ సినిమాను నిర్మించాడు. అయితే ఈ సినిమా విడుదలకు ముందే బంపరాఫర్ ప్రకటించింది చిత్రబృందం. ఈ సినిమాకు బుక్ మై షోలో రూ.250 విలువైన కూపన్ కోడ్ ఇవ్వనున్నట్లు ప్రకటించింది. 250 అనే కూపన్ కోడ్‌ని ఎంటర్ చేస్తే ఫ్రీగా సినిమా చూడవచ్చని తెలిపింది. ఈ ఆఫర్ విడుదల రోజైన 24 నుంచి రిపబ్లిక్ డే వరకు కొనసాగుతుందని తెలిపింది. ఈ ఆఫర్‌ను పొందడానికి ప్రకటించింది.

# ఆ విషయం తెలియదు.. సుకుమార్ ఇంటి పక్కన లేను కాబట్టి రాలేదు.. ఐటీ దాడులపై వెంకటేశ్, అనిల్ రావిపూడి



సినీ ప్రముఖుల నివాసాల్లో మంగళవారం ఉదయం నుంచి ఐటీ అధికారులు దాడులు కొనసాగుతున్నాయని తెలిసిందే. వరుసగా మూడో రోజూ ఐటీ అధికారులు సోదాలు చేపడుతున్నారు. ప్రముఖ నిర్మాత రాజు నివాసాలు, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఆఫీసుతోపాటు మైత్రీ మూవీ మేకర్స్, మ్యాంగో మీడియా సంస్థలు, పుష్ప 2 డైరెక్టర్ సుకుమార్‌తోపాటు దిల్ రాజు సోదరుడు శిరీశ్, కుమార్తె హన్సితరెడ్డి ఇండ్లలోనూ.. దిల్ రాజు వ్యాపార భాగస్వాముల నివాసాల్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు.
ఈ నేపథ్యంలో సంక్రాంతికి వస్తున్నాం టీం స్పందించింది. ప్రొడ్యూసర్ మీద ఐటీ దాడులు జరిగే స్థాయికి ఈ సినిమా కలెక్షన్స్ రావడం గురించి రిపోర్టర్ ప్రశ్నించగా.. నిజమా.. ఐటీ దాడుల విషయం నాకు తెలియదని హీరో వెంకటేశ్ అన్నాడు. డైరెక్టర్ అనిల్ రావిపూడి స్పందిస్తూ.. ప్రతీ రెండేళ్లకోసారి ఐటీ దాడులు జరుగడం సహజం. దిల్ రాజుపైనే కాదు చాలా మంది ఇండ్లల్లో ఐటీ దాడుదలు జరిగాయి. సంక్రాంతికి వస్తున్నామని మేమంటే.. సంక్రాంతికి వస్తున్నామని ఐటీ వాళ్లు వచ్చారు. నా ఇంటిపై అయితే ఐటీ దాడులు జరుగలేదన్నాడు.
సుకుమార్ ఇంట్లో ఐటీ దాడుల గురించి అడుగగా.. సుకుమార్ ఇంటి పక్కన నేను లేను కాబట్టి ఐటీ అధికారులు రాలేదు. త్వరలోనే సుకుమార్ ఇంటి పక్కకు షిఫ్ట్ అవుతున్నాను. ఇప్పుడు మీరు అడిగారు కాబట్టి కచ్చితంగా వాళ్ళు వచ్చే అవకాశం ఉందంటూ చమత్కరించాడు అనిల్ రావిపూడి .ఐటీ అధికారులు సినీ సంస్థలకు ఫైనాన్స్ చేస్తున్న వారి నివాసాలు, కార్యాలయాల్లో అధికారులు తనిఖీలు చేస్తున్నారు. నిర్మాత నెక్కంటి శ్రీధర్ నివాసంతోపాటు ఇటీవల విడుదలైన భారీ బడ్జెట్ సినిమాల ఇండ్లలో సోదాలు కొనసాగుతున్నాయి.
ఐటీ సోదాలు నా ఒక్కడిపైనే జరుగడం లేదు: దిల్ రాజుఐటీ సోదాలు నా ఒక్కడిపైనే జరుగడం లేదని నిర్మాత దిల్ రాజు అన్నారు. ఇండస్ట్రీ మొత్తం సోదాలు కొనసాగుతున్నాయని తెలియజేశారు. తాను విజయ్‌తో తెరకెక్కించిన వారిసు (వారసుడు) సినిమా రూ.120 కోట్లు మాత్రమే వసూళ్లు చేసిందని దిల్ రాజు ఐటీ అధికారులకు చెప్పినట్టు తెలిసింది. అంతేకాదు విజయ్‌కు రూ.40 కోట్లు రెమ్యునరేషన్ ఇచ్చాం. ఈ సినిమాకు వచ్చిన నష్టాలను పూడ్చేందుకు డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లకు రూ.60 కోట్ల నష్టపరిహారం చెల్లించామని చెప్పినట్టు సమాచారం.ఐటీ అధికారులు సోదాల్లో భాగంగా ఇప్పటికే దిల్ రాజు భార్య తేజస్వినిని బ్యాంక్‌కు తీసుకెళ్లారని తెలిసిందే. . బ్యాంకు వివరాలు కావాలని అధికారులు అడిగారు. బ్యాంకు లాకర్స్ ఓపెన్ చేసి చూపించామని తేజస్విని చెప్పారు.


# చెక్‌బౌన్స్ కేసుపై స్పందించిన రామ్ గోపాల్ వర్మ

చెక్‌బౌన్స్ కేసు వివాదాస్పద దర్శకుడు రామ్ గోపాల్ వర్మకు ముంబయి అంధేరీ మెజిస్ట్రేట్ కోర్టు మూడు నెలల జైలు శిక్ష విధించడంతో పాటు వర్మపై నాన్‌బెయిలబుల్ వారెంట్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే.2018లో రాంగోపాల్ వర్మపై చెక్‌బౌన్స్ కేసు నమోదు అవ్వగా.. మహేష్‌చంద్ర మిశ్రా అనే వ్యక్తి శ్రీ అనే కంపెనీ పేరుతో వర్మపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పటి నుంచి ఈ కేసు విచారణ జరుగుతుండగా.. వర్మ ఒక్కసారి కూడా కోర్టుకు హాజరుకావడం లేదు. దీంతో ఆగ్రహించిన కోర్టు వర్మపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. రాబోయే మూడు నెలల్లో ఫిర్యాదు దారుడికి రూ.3.72 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించింది. లేదంటే మూడు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని మెజిస్ట్రేట్ తీర్పు వెల్లడించింది.అయితే ఈ కేసుకు సంబంధించి ట్విట్టర్ వేదికగా స్పందించారు వర్మ. నా మీద అంధేరి కోర్టు విధించిన శిక్షకు సంబంధించి నేను క్లారిటీ ఇవ్వాలి అనుకుంటున్నాను.. ఇది 7 ఏండ్ల క్రితం నాటి విషయం. నా మాజీ ఉద్యోగితో ?
2.38 లక్షల వివాదానికి సంబంధించినది. నా న్యాయవాదులు ఈ ఫిర్యాదుపై విచారణ జరుపుతున్నారు. కేసు ప్రస్తుతం



కోర్టులో ఉన్నందున దీని గురించి ఇంతకంటే ఏం చెప్పలేను అంటూ ఆర్జీవీ రాసుకోచ్చాడు.

# బ్యాక్ టు వర్క్.. వెబ్ సిరీస్ షూట్‌లో సమంత



తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న భామల్లో ఒకరు సమంత సిటాడెల్ వెబ్ ప్రాజెక్ట్‌తో బిజీగా మారిన ఈ బ్యూటీ.. విడుదల తర్వాత రిలాక్సేషన్ మూడ్‌లోకి వెళ్లిపోయింది. సమంత క్రిస్మస్, న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ కోసం యూఎస్ టూర్‌లో ఉన్న విషయం తెలిసిందే.యూఎస్‌లో తన వర్కవుట్ సెషన్‌తోపాటు ఇతర కార్యకలాపాల గురించి అప్‌డేట్స్‌ను నెట్టింట షేర్ చేసుకుంది. అయితే సామ్ తన లాంగ్ ట్రిప్ వెకేషన్ ముగించుకొని ఇండియాకు తిరిగొచ్చేసింది. బుధవారం చెన్నై, ముంబైలో జరిగిన ఈవెంట్స్‌లో పాల్గొన్నది. చెన్నైలోని సత్యభామ యూనివర్సిటీలో వరల్డ్ పికిల్‌బాల్ లీగ్ కోసం చెన్నై సూపర్ చాంప్స్ జెర్సీని లాంచ్ చేసింది. ఈవెంట్ ముగిసిన తర్వాత ముంబైకి పయనమైంది.మళ్లీ చాలా కాలం తర్వాత తన కొత్త వెబ్ సిరీస్ వెబ్ సిరీస్ షూట్‌లో జాయిన్ అయింది. ఇప్పుడీ అప్‌డేట్‌తో ఫుల్ ఖుషీ అవుతున్నారు సామ్ అభిమానులు. విజయ్ దేవరకొండతో చివరగా ఖుషి సినిమాలో నటించింది సమంత. ఈ సినిమా తర్వాత తెలుగులో మళ్లీ కొత్త ప్రాజెక్టు ప్రకటించలేదు.

## ఇంటర్వెల్‌కే మొత్తం డబ్బు ఇచ్చేయొచ్చు..

# అఖండ 2పై ఎస్ థమన్

టాలీవుడ్ యాక్టర్ నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం అఖండ 2 షూట్‌తో బిజీగా ఉన్నాడని తెలిసిందే. బోయపాటి శీను డైరెక్షన్‌లో అఖండ్‌కు సీక్వెల్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి ఎస్ థమన్‌మరోసారి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడని తెలిసిందే. ఈ సినిమాను 2025 సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించారు.తాజాగా డాకు మహారాజ్ సక్సెస్ ఈవెంట్‌లో ఎస్ థమన్ చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. డాకు మహారాజ్ తీసుకొచ్చి ఇక్కడ ఆపింది. అఖండ 2 ఏం చేస్తుందో నాకు తెలుస్తోంది. అసలు మామూలుగా ఉండదు.. మీరు ముందుగా ప్రిపేర్ అవ్వండి.. అయిపోండి. బోయపాటి మామూలు కసిగా లేదు. ఇంటర్వెల్‌కే మొత్తం డబ్బు ఇచ్చేయొచ్చు. సెకండాఫ్ మనకు అదనపు వినోదమన్నమాట. ఇప్పటి నుంచే ప్రిపేర్ అవుతున్నాం. ఆ సినిమాకు ఎలా చేయాలని ఇప్పటినుంచే చదువుకుంటున్నామంటూ చెప్పుకొచ్చాడు. ఇప్పకీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతూ అభిమానులకు గూస్‌బంప్స్ తెప్పిస్తున్నాయి.బాలయ్య ఆశీస్సులు తీసుకుని..సంగీతం హిట్టయితే సినిమా సగం హిట్టయినట్టే. ఈయన సినిమా హిట్టవడం కాదు.. ఎక్కడిక్కడ ఎక్కడికక్కడ ఊఫర్లు, స్పీకర్లు బ్లాస్ట్ అవుతున్నాయి. సినిమాను అర్థం చేసుకోవడం వేరు.. మామూలుగా వారి పని నిర్వర్తించడం వేరు. ఇంత కంటెంట్ ఇస్తున్నాం. మరి సంగీతం, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఎలా ఉంటుందనే దానికి స్పందన జనం నుంచి కాదు.. ముందు మా నుంచి రావాలన్నాడు. పాటలే కాదు.. బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ స్పీకర్లు, బాక్స్ బద్దలైపోయేలా బాణీలను సమకూర్చిన మా తమ్ముడికి నా ఆశీస్సులు తెలియజేసుకుంటున్నానని అని బాలకృష్ణ చెప్పగానే.. బాలయ్య కాళ్లకు నమస్కారం చేసి దీవెనలు అందుకున్నాడు థమన్.ఇటీవలే యూపీలోని మహాకుంభ్‌మేళాలో షూటింగ్ మొదలు కాగా.. ఈ షెడ్యూల్‌ను పూర్తయింది. మరోవైపు బోయపాటి టీం రీసెంట్‌గా లొకేషన్ వేటలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా నందిగామలో పర్యటించింది.నందిగామ నియోజకవర్గంలోని చందర్లపాడు మండలం నిర్మిస్తున్నారు.



# నేను బ్లాక్ మనీ తీసుకోను.. నాదంతా వైట్ : విక్టరీ వెంకటేష్




విక్టరీ వెంకటేష్ కథానాయకుడిగా వచ్చిన రీసెంట్ బ్లాక్ బస్టర్ సంక్రాంతికి వస్తున్నాం మీనాక్షి చౌదరి ఐశ్వర్య రాజేష్ హీరోయిన్లుగా నటించిన ఈ సినిమాకు అనిల్ రావిపూడి దర్శకత్వం వహించగా.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా వచ్చి బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా.. కేవలం 9 రోజుల్లోనే రూ.230 కోట్ల వసూళ్లను రాబట్టింది. దీంతో తాజాగా మూవీ టీం సక్సెస్ మీట్‌ను ఏర్పాటు చేసింది.ఇందులో దర్శకుడు అనిల్ రావిపూడితో పాటు నటుడు వెంకటేశ్ పాల్గొన్నారు. అయితే గత మూడు రోజులుగా టాలీవుడ్ ప్రముఖులపై ఐటీ రైడ్‌లు అవుతున్న నేపథ్యంలో ఒక రిపోర్టర్ వెంకటేశ్‌ని అడుగుతూ.. హీరోలు కనుక మొత్తం వైట్ మనీ తీసుకుంటే ఏ నిర్మాతకు బ్లాక్ ఇవ్వవలసిన అవసరం లేదు. దీనిపై మీరేం అంటారు అంటూ రిపోర్టర్ వెంకీని ప్రశ్నించగా.. వెంకీ మాట్లాడుతూ..
మిగత హీరోల గురించి నాకు తెలియదు. నాదాంతా ఫుల్ వైట్. నేను తీసుకొనేదే కొంత అది కూడా వైట్‌లోనే.. అది కూడా నా చేతికి రాదు. ఆఫీస్‌కు వెళుతుంది. అందులో నుంచి కూడా నా ఖర్చుల కోసం తీసుకుంటాను అంటూ వెంకటేశ్ చెప్పుకోచ్చాడు.

## నేను రిటైర్ కావడం సంతోషంగా ఉంది.. ఛావా మూవీ ఈవెంట్‌లో రష్మిక మందన్నా షాకింగ్ కామెంట్స్



బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం ఛావా లక్ష్మణ్ ఉటేకం దర్శకత్వం వహిస్తుండగా.. మ్యాడ్‌డాక్ ఫిల్మ్స్ పతాకంపై దినేశ్ విజన్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఈ మూవీ ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో రష్మిక తనకు ఇంత ముఖ్యమైన పాత్ర పోషించే అవకాశం ఇచ్చిన దర్శకనిర్మాతలకు కృతజ్ఞతలు తెలియజేసింది.అంతేకాదు తన పాత్ర ప్రాధాన్యత గురించి తెలియజేస్తూ.. ఫన్నీగా కామెంట్ చేసింది. ఈ అవకాశం ఒక గౌరవంగా భావిస్తున్నా. దక్షిణాది నుండి వచ్చిన ఓ అమ్మాయికి మహారాణిగా యేసుబాయి పాత్ర పోషించే అవ కాశం రావడం నా జీవితంలో నేను కోరుకునే అత్యంత గౌరవప్రదమైన.. గొప్ప ప్రత్యేకత కలిగిన విషయం.తర్వాత నేను రిటైర్ కావడం సంతోషంగా ఉందని లక్ష్మణ్ సర్‌కు చెబుతున్నానంది రష్మిక మందన్నా అన్నారు.'నేను ఏడ్చే వ్యక్తిని కాదు, కానీ ఈ ట్రైలర్ నన్ను ఏడిపించేసింది. విక్కీ కౌశల్ దేవుడిలా కనిపిస్తున్నాడు.. అతను ఛావా.' అంటూ చెప్పుకొచ్చింది రష్మిక మందన్నా. ఇంతకీ రష్మిక మందన్నా కేవలం తన పాత్రనుద్దేశించి మాత్రమే ఇలా మాట్లాడిందా..? లేదంటే నిజంగా రిటైర్‌మెంట్ తీసుకుంటుందా..? అంటూ నెట్టింట తెగ చర్చ నడుస్తోంది.